
జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 365 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 12 - జున్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

7 వేలు దాటిన యాక్టివ్ కేసుల సంఖ్య

ప్రధాని మోదీని కలిసే వారికి ఆర్టీ-పీసీఆర్ పరీక్ష తప్పనిసరి

గడిచిన 24 గంటల్లో 306 కొత్త కేసులు నమోదు

కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు



ఢిల్లీ : దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసే మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని మిగతా..2లో

# యశోద ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి.. పరామర్శించిన కేసీఆర్, కవిత

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జారిపడి గాయపడ్డ

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పల్లా

కాళేశ్వరం కమిషన్ విచారణ

అనంతరం నేరుగా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్

పల్లా ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను

అడిగి తెలుసుకున్న మాజీ సీఎం మిగతా..2లో



# భారతీయుడిపై అమెరికాలో దురుసు ప్రవర్తన



- అమెరికా నెవార్క్ ఎయిర్‌పోర్ట్‌లో భారత యువకుడిపై అధికారుల దురుసు ప్రవర్తన
- యువకుడు వీసా లేకుండా అక్రమంగా అమెరికా వెళ్లాడని భారత విదేశాంగ శాఖ వెల్లడి
- ప్రయాణ సమయంలో యువకుడి ప్రవర్తన కూడా సరిగా లేదని తెలిపిన ఎంఈఏ
- యువకుడిది తప్పే అయినా, అధికారుల చర్యను ఖండించిన భారత్

అమెరికాలోని నెవార్క్ విమానాశ్రయంలో ఇటీవల ఒక భారతీయ యువకుడి పట్ల అక్కడి భద్రతాధికారులు వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దుమారం రేగింది. తాజాగా ఈ ఉదంతంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. సదరు యువకుడు నిబంధనలకు విరుద్ధంగా, సరైన వీసా లేకుండా అక్రమంగా మిగతా..2లో

## అనవసరమైన వాక్చాతుర్యాన్ని మానుకోండి..

మంత్రులకు వార్నింగ్ ఇచ్చిన ప్రధాని మోదీ!



ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో బుధవారం(జూన్ 11) జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే, గత 11 సంవత్సరాలలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలని ప్రధాని మంత్రులను కోరారు. మంత్రులందరూ తమ తమ మంత్రిత్వ శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దీంతో పాటు, అనవసరమైన ప్రకటనలు చేయవద్దని ప్రధాని మోదీ మంత్రులకు సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రధాని మోదీ కేబినెట్ సమావేశంలో చెప్పారని వర్గాలు తెలిపాయి. గత 11 సంవత్సరాలలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, విజయాల గురించి ప్రజలకు తెలియజేయాలి. మిగతా..2లో

## చదువుకునే పిల్లలందరికీ

# 'తల్లికి వందనం': నారా లోకేష్

కొత్త విద్యా సంవత్సరం వేళ 'తల్లికి వందనం' పథకానికి సీఎం ఆమోదం

కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి సందర్భంగా ఈ పథకం అమలు

చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి

67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లు జమ

సూపర్ సిక్స్ హామీల్లో మరొకటి నెరవేరిందని మంత్రి లోకేష్ వెల్లడి

ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు



అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ విద్యార్థుల తల్లులకు శుభవార్త అందించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకం అమలుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారని రాష్ట్ర విద్య, మిగతా..2లో

## విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు - సైయెంట్, ఏఐసీటీఈతో ప్రభుత్వం ఒప్పందం




- ఏపీ సర్కార్ కీలక ఒప్పందం - సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో
- రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం మధ్య అవగాహన ఒప్పందం
- విద్యార్థులు, అధ్యాపకుల్లో వీటికి సంబంధించిన శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషి చేయనున్నారు.

అమరావతి : యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్?వేర్


# మాట నిలబెట్టుకున్న సర్కార్..

- కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.
- ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న
- జూన్ 12న తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది.
- రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులను వారి వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.




అమరావతి, జూన్ 11: తల్లులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు (గురువారం) తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. రేపే (జూన్ 12) తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులను వారి వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది సర్కార్. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు




- భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా పలు జిల్లాలను వాతావరణ శాఖ హెచ్చరించింది.
- రానున్న ఐదు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.

విశాఖపట్నం, జూన్ 11: పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా తీరాన్ని అనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అలాగే రుతుపవనాలు చురుకుగా కదులుతోన్నాయి. వీటి ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న 24 గంటల్లో ఒక మోస్తారు వర్షాలతోపాటు ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ నుండి మిగతా..2లో

# నేను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి వారికి నో ఎంట్రీ

- మాజీ సీఎం కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.
- కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాల్లో ఆమె కూడా భాగం అయ్యిందా?
- కేంద్ర కేబినెట్‌లో ఎప్పుడైనా తెలంగాణ అంశాలను ఆయన ప్రస్తావించారా అని నిలదీశారు.
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం




అధిష్ఠానంతో ఎటువంటి చర్చలు జరగలేదని.. కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమే అధిష్ఠానంతో చర్చించినట్లు రేవంత్ రెడ్డి వివరించారు. కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ విమర్శలు.. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. కొత్త మంత్రులకు కేటాయించే శాఖలపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు కేటాయిస్తానని ఆయన తెలిపారు. మంత్రులకు శాఖల కేటాయింపు అంశంపై స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు ప్రధాన శత్రువులని ఆయన అన్నారు. తాను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్‌లోకి ఎంట్రీ ఉండదని స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న

# కాళేశ్వరంపై ముగిసిన కేసీఆర్? విచారణ




- ముగిసిన మాజీ సీఎం కేసీఆర్? విచారణ
- 50 నిమిషాల పాటు ప్రశ్నించిన కమిషన్?
- జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్? విచారణ
- కాళేశ్వరం వేగంగా పూర్తి చేసేందుకే కార్పొరేషన్? ఏర్పాటు చేశామన్నారు.
- ఆపరేషన్?, నిర్వహణ కోసం రూ.280 కోట్లు కేటాయించామని కమిషన్?కు కేసీఆర్? వివరించారు.

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అంశాలపై మాజీ సీఎం కేసీఆర్?ను 50 నిమిషాల పాటు జస్టిస్? పీసీ ఘోష్ కమిషన్? విచారించింది. మాజీ ముఖ్యమంత్రికి 115వ సాక్షిగా కాళేశ్వరం కమిషన్? విచారించింది. జలుబుతో స్వల్ప అనారోగ్యంగా ఉందని, అనారోగ్యం వల్ల విచారణ సమయంలో ఎవరూ ఉండొద్దని మాజీ సీఎం కోరారు. కేసీఆర్? చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్? పీసీ ఘోష్? మీడియా, ఇతరులు లేకుండానే కేసీఆర్?ను ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కేసీఆర్? నివేదికను కమిషన్?కు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పవర్? పాయింట్? ప్రజెంటేషన్? నివేదికను కూడా కేసీఆర్? అందించారు. మాజీ సీఎం కేసీఆర్?ను కాళేశ్వరం కమిషన్? 18 ప్రశ్నలను అడిగింది.

## చదువుకునే పిల్లలందరికీ ‘తల్లికి వందనం’: నారా లోకేష్

మొదటి పేజి తరువాయి

ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. వీరి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం మొత్తం రూ. 8745 కోట్లు జమ చేయనుంది. ఒకటో తరగతిలో కొత్తగా అడ్మిషన్ పొందే చిన్నారులతో పాటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లులకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తు చేశారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగా డీఎస్సీ ప్రకటన, దీపం-2 పథకాల అమలు దిశగా చర్యలు తీసుకున్నామని, తాజాగా ‘తల్లికి వందనం’ పథకం అమలుతో మరో ముఖ్యమైన హామీని నిలబెట్టుకున్నామని లోకేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ పథకానికి పచ్చజెండా ఊపడం సంతోషకరమని ఆయన అన్నారు.

### యశోద ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి..

## పరామర్శించిన కేసీఆర్, కవిత

హైదరాబాద్ : బీఆర్ఎస్ సీనియర్ నేత, శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ఉదయం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కాలు జారి కింద పడటంతో ఆయనకు గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయన్ను పరామర్శించారు. బుధవారం బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. విచారణ ముగిసిన వెంటనే ఆయన నేరుగా యశోద ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్ రావు తదితరులు ఉన్నారు. పల్లా త్వరగా కోలుకోవాలని కేసీఆర్ ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా యశోద ఆస్పత్రికి వెళ్లి పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించారు.

## భారతీయుడిపై అమెరికాలో దురుసు ప్రవర్తన

అమెరికా వెళ్ళాడని, అతని ప్రవర్తన కూడా సరిగా లేదని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. విదేశాంగ శాఖ వర్గాల కథనం ప్రకారం, హర్యానాకు చెందిన ఈ యువకుడి ప్రవర్తన ప్రయాణ సమయంలో ఆమోదయోగ్యంగా లేదని తెలిసింది. “ఆ యువకుడు తప్పు చేశాడు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోకి ప్రవేశించాడు. అతని ఆరోగ్యం కుదుటపడిన తర్వాత, అతడిని తిరిగి భారతదేశానికి పంపించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ విషయమై అమెరికా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం” అని ఎంఈఏ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, యువకుడు అక్రమంగా ప్రవేశించి ఉండవచ్చని అంగీకరిస్తూనే, భద్రతా సిబ్బంది అతనిపై వ్యవహరించిన తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యువకుడిని నేలపై పడేసి, చేతులను వెనక్కి విరిచి కట్టేసిన దృశ్యాలు తీవ్ర ఆందోళన కలిగించాయి. ఇటువంటి చర్యలు ఆమోదయోగ్యం కావని భారత్ స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల విషయంలో అమెరికా కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. గతంలో ట్రంప్ పరిపాలన నుంచి ఈ వైఖరి మరింత కఠినతరమైంది. అనేక మంది అక్రమ వలసదారులను, వారిలో భారతీయులతో సహా, పలువురిని స్వదేశాలకు తిప్పి పంపించారు. ఈ నేపథ్యంలో, పౌరులు సరైన పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లవద్దని భారత ప్రభుత్వం పదేపదే హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంది. అయినప్పటికీ, కొందరు అక్రమ మార్గాలను ఆశ్రయిస్తూనే ఉన్నారు.

### విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు

## - సైయెంట్, ఏఐసీటీఈతో ప్రభుత్వం ఒప్పందం

సంస్థ సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీ సర్కార్ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్? సమక్షంలో సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. తద్వారా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించనున్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేథోసంపత్తి (ఐపీ) సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించనున్నారు. ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలలో నైపుణ్యాలు, సామర్థ్య పెంపునకు కృషి చేయనున్నారు.ఈ ఒప్పందం ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడుదారుల మధ్య సహకారాన్ని పెంపొందించనున్నారు. ఇందులో భాగంగా ఐ-కేర్, ఐ-కేఫ్ కేంద్రాలను స్థాపించడంతో పాటు ఇంజినీరింగ్ కాలేజీల్లో మేథోసంపత్తి హక్కులు, సాంకేతిక బదలాయింపు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలోని విద్యాసంస్థలపై దృష్టి సారించనున్నారు. ఈ మేరకు బూట్ క్యాంప్స్, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఫెయిర్స్, ఎంటర్ ప్రెన్యూర్?షిప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. క్లస్టర్ స్థాయి కాంక్లేవులు, పరిశ్రమ నిపుణులతో మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థులు, అధ్యాపకుల్లో వీటికి సంబంధించిన శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషి చేయనున్నారు. వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం కోసం నోడల్ ఆఫీస్?గా ఏపీఎస్ఎస్?డీసీ వ్యవహరించనుంది.

## రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు

అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. అలాగే బాపట్ల, కృష్ణ, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అయితే కృష్ణాజిల్లాలోని గుడివాడ పట్టణంలో అత్యధికంగా 11సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. అలాగే కైకలూరు, మచిలీపట్నం 7, ఏలూరు 6, నూజివీడు, భీమడోలు, రేపల్లెలలో 5 సెంటీమీటర్లు, లేపాక్షిలో 4 సెంటీమీట్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వివరించింది.

## దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. తాజాగా నమోదవుతున్న కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలు దాటింది. బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కరోనా కేసులు వెలుగుచూశాయి. దీంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 7,121కి చేరింది. ఇప్పటివరకు దేశంలో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 74కు పెరిగింది. ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని ఆరోగ్య శాఖ సూచించింది. ముఖ్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యే కేంద్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ముఖ్యమైన వ్యక్తులు తప్పనిసరిగా ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా పీఎంఓ అధికారులు చేస్తున్నారని సమాచారం. దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం 7,121 యాక్టివ్ కేసుల్లో కేరళలో అత్యధికంగా 2,223 కేసులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో గుజరాత్ (1,223), ఢిల్లీ (757), పశ్చిమ బెంగాల్ (747), మహారాష్ట్ర (615), కర్ణాటక (459) రాష్ట్రాలు నిలిచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 72 యాక్టివ్ కేసులు ఉండగా, తెలంగాణలో 11 కేసులు నమోదయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో 229, తమిళనాడులో 204, రాజస్థాన్‌లో 138, హర్యానాలో 125, మధ్యప్రదేశ్‌లో 65, ఛత్తీస్‌గఢ్‌లో 48, బీహార్‌లో 47, ఒడిశాలో 41, సిక్కిం, పంజాబ్‌లలో ఒక్కో రాష్ట్రంలో 33 చొప్పున కేసులు ఉన్నాయి. పుదుచ్చేరి, ఝార?ండ్‌లలో చెరో 10, జమ్ముకశ్మీర్‌లో 9, అసోం, గోవాలలో 6 చొప్పున, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లలో 3 చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో 2, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

### నేను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి

## కాంగ్రెస్‌లోకి ఎంట్రీ ఉండదు

కవితే ఇవాళ ఆయన వెంట కమిషన్ విచారణకు వెళ్లిందని..కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాల్లో ఆమె కూడా భాగం అయ్యిందా? అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈరోజు కేసీఆర్ తన అభిప్రాయాన్ని చెప్పారని.. రెండు మూడు రోజుల్లో కాళేశ్వరంపై ప్రెస్ మీట్ పెట్టి అన్ని అంశాలను ప్రజలకు వివరిస్తానని ఆయన అన్నారు.

**కిషన్ రెడ్డిపై సీఎం రేవంత్ ఆగ్రహం..**



ఇదిలా ఉండగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డేనని ఆయన ఆరోపించారు. కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి ఏ రోజైనా నివేదిక ఇచ్చారా.. కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో ఎప్పుడైనా తెలంగాణ అంశాలను ఆయన ప్రస్తావించారా అని నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో ట్రైన్‌ను తీసుకువెళ్లారు, ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారు, తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏమి తీసుకువచ్చారని ప్రశ్నించారు.

### అనవసరమైన వాక్చాతుర్యాన్ని మానుకోండి..

## మంత్రులకు వార్నింగ్ ఇచ్చిన ప్రధాని మోదీ!

మొదటి పేజి తరువాయి



అందరు మంత్రులు తమ తమ మంత్రిత్వ శాఖలపై దృష్టి సారించి, తమ సొంత విభాగాలకు సంబంధించిన విజయాల గురించి చెప్పాలని ప్రధాని మోదీ అన్నారు. మంత్రివర్గ సమావేశంలో ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారు. మంత్రులు తమ తమ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన విషయాలపై దృష్టి పెట్టాలని అన్నారు. తమ మంత్రిత్వ శాఖలు కాకుండా ఇతర అంశాలపై మాట్లాడటం మానుకోవాలని సూచించినట్లు సమాచారం. అలాగే, అనవసరమైన ప్రకటనలు చేయవద్దు. మంత్రిత్వ శాఖ పనితీరు గురించి పత్రికా సమావేశాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా, భవిష్యత్తులో కూడా, మంత్రులు వివిధ నగరాలకు వెళ్లి మీడియా సమావేశాల ద్వారా ప్రభుత్వ విజయాల గురించి చెప్పమని కోరారు. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బళ్లారి-చికజాజూరు రైల్వే డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ లైన్ నిర్మాణంతో పశ్చిమ తీరంలో ఉన్న మంగళూరు పోర్టుకు ఆంధ్రప్రదేశ్ తోపాటు సికింద్రాబాద్, హైదరాబాద్‌కు కనెక్టివిటీ లభిస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బళ్లారి , చిత్రదుర్గ, అనంతపురం మీదుగా లైన్‌ను నిర్మిస్తారు. 3342 కోట్లతో 185 కిలోమీటర్ల మేర రైల్వే డబ్లింగ్ పనులకు ఆమోదం లభించింది. దీంతో ఏపీ లోని అనంతపురం జిల్లాకు ప్రయోజనం చేకూరనుంది. మొత్తం 185 కిలోమీటర్లు, 19 స్టేషన్లు, 29 పెద్ద వంతెనలు, 230 చిన్న వంతెనలు, 21 రోబ్‌లు, 85 రబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 470 గ్రామాలకు కనెక్టివిటీ, 13 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. ఐరన్ ఓర్, కోకింగ్ కోల్, స్టీల్, ఎరువులు, ధాన్యం, పెట్రోలియం ఉత్పత్తుల రవాణాకు అనుకూలంగా మారనున్నాయి. దాదాపు18.9 మిలియన్ టన్నుల అదనపు సరుకుల రవాణాకు వీలవుతుంది. ఇదిలావుంటే, ప్రభుత్వంలోని సీనియర్ మంత్రులు దేశంలోని వివిధ నగరాల్లో మీడియా సమావేశాల ద్వారా 11 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాల గురించి వివరించారు. మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకోవడాన్ని ప్రజా సేవలో స్వర్ణయుగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం అభివర్ణించగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారతదేశం పూర్తిగా సన్నద్ధమైందని, తన ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవాలనే సంకల్పంలో దృఢంగా ఉందని అన్నారు. సీనియర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా మాట్లాడుతూ, మోదీ దార్శనిక నాయకత్వంలో, భారతదేశం సేవ, సుపరిపాలన మరియు సమ్మిళిత వృద్ధి ఆధారంగా చారిత్రాత్మక పరివర్తనను సాధించిందని అన్నారు. దేశం సామాజిక న్యాయం, సాంస్కృతిక గర్వం, జాతీయ భద్రతతో కూడిన ఆర్థిక పునరుజ్జీవనం యొక్క కొత్త శకాన్ని చూసిందని ప్రభుత్వ మిత్రపక్షం లోక్ జనశక్తి పార్టీ నాయకుడు మరియు కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో అన్నారు.

## కాళేశ్వరంపై ముగిసిన కేసీఆర్? విచారణ

మొదటి పేజి తరువాయి



అడగ్గా, కాళేశ్వరం రీఇంజినీరింగ్? గురించి కేసీఆర్? వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి కేబినెట్? ఆమోదం ఉందా అని కమిషన్? ప్రశ్నించింది. అందుకు సమాధానంగా కేబినెట్? ఆమోదంతోనే ఆనకట్టల నిర్మాణం జరిగిందని కేసీఆర్? చెప్పారు. అలాగే వ్యాప్కోస్? సిఫారసుల ప్రకారమే నిర్మాణం జరిగిందన్నారు. ఈ కాళేశ్వరం నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్?కు కేసీఆర్? అందించారు. కాళేశ్వరం కార్పొరేషన్? గురించి జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్? ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్? ఏర్పాటు చేశామని కేసీఆర్? తెలిపారు. కాళేశ్వరం వేగంగా పూర్తి చేసేందుకే కార్పొరేషన్? ఏర్పాటు చేశామన్నారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్?ను కమిషన్? వివరణ అడగ్గా, ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని ఆయన సమాధానం ఇచ్చారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు, సాంకేతిక అంశాలు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం చేపట్టినట్లు కేసీఆర్? వివరించారు. జీవో నంబర్? 45ను కమిషన్?కు కేసీఆర్? ఇచ్చారు. ఆపరేషన్స్? అండ్? మెయిన్?టెన్స్? బుక్?ను కూడా కమిషన్?కు మాజీ ముఖ్యమంత్రి సమర్పించారు. కాళేశ్వరం నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం : అలాగే బ్యారేజీల్లో ఎంత నీరు నిల్వచేయాలని మీరు ఆదేశాలు ఇచ్చారా అని కేసీఆర్?ను కమిషన్? అడగ్గా, ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆయన బదులిచ్చారు. నీటిని మళ్లించేందుకు ఎంత నిల్వ చేయాలన్నది సాంకేతిక బృందం చూసుకుంటుందని తెలిపారు. నీటి నిల్వ అనేది రాజకీయపరమైన నిర్ణయం కాదని, కరోనా, ఇతర కారణాల వల్ల కాళేశ్వరం కార్పొరేషన్?కు ఆదాయం రాలేదని చెప్పారు. ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చినందున ఆ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించిందని కేసీఆర్? వివరాలు వెల్లడించారు. మూడు చోట్ల ఆనకట్టలు కట్టాలని వ్యాప్కోస్? సిఫారసు చేసిందన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రత్యేకంగా క్వాలిటీ కంట్రోల్? విభాగాన్ని ఏర్పాటు చేశామని, ఒక ఈఈ అక్కడ అందుబాటులో ఉండేలా చూశామని తెలిపారు. ఆపరేషన్?, నిర్వహణ కోసం రూ.280 కోట్లు కేటాయించామని కమిషన్?కు కేసీఆర్? వివరించారు. 4 వేల మంది ఇంజినీర్లు పరిశీలన : రీఇంజినీరింగ్? అంశాన్ని 4 వేల మంది ఇంజినీర్లు పరిశీలించారని మాజీ సీఎం కేసీఆర్? తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో ఆనకట్ట నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని కేసీఆర్? వివరించారు. ఎస్?ఆర్?ఎస్?పీ మొదలు గోదావరి మొత్తం వ్యాప్కోస్? సంస్థ సర్వే చేసిందని కమిషన్?తో పేర్కొన్నారు. కేసీఆర్?తో పాటు బీఆర్కే భవన్?లోకి 9 మంది : కమిషన్ నోటీసుల నేపథ్యంలో కేసీఆర్ గత కొన్నాళ్లుగా సంప్రదింపులు జరిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆయనతో పలుమార్లు సమావేశమయ్యారు. న్యాయవాదులు, విశ్రాంత ఇంజినీర్లతో చర్చించి అవసరమైన వివరాలు, సమాచారం, డాక్యుమెంట్లు సిద్ధం చేసుకున్నారు. ఎర్రవల్లిలో ఉన్న కేసీఆర్ ఉదయం అక్కడినుంచి నేరుగా కమిషన్ కార్యాలయం బీఆర్కే భవన్ చేరుకున్నారు. కేసీఆర్ విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అక్కడకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేసీఆర్?తో పాటు 9 మంది బీఆర్?ఎస్? నేతలను మాత్రమే బీఆర్కే భవన్ లోపలికి అనుమతించిన, కేసీఆర్? విజ్ఞప్తి మేరకు విచారణ సమయంలో అతని దగ్గర ఎవరూ లేరు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్- కాగ్? నివేదిక సహా విజిలెన్స్ విభాగం, ఎన్డీఎస్?ఏ ఇచ్చిన నివేదికను కమిషన్ పరిశీలించింది. విచారణ దాదాపుగా పూర్తయిన తరుణంలో విధానపర నిర్ణయాలు, ఆర్థికపర అంశాలపై మాజీమంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఈ నెల 5నే కేసీఆర్ హాజరు కావాల్సి ఉన్నా ఆరోగ్య కారణాల రీత్యా మరో తేదీ అడగడంతో విచారణ నేటికి వాయిదా వేశారు. ఇప్పుడు కేసీఆర్?ను విచారించడంతో 115 మందిని విచారించినట్లు అయింది.

## మాట నిలబెట్టుకున్న సర్కార్..

మొదటి పేజి తరువాయి





ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు అర్ధరాత్రి నుంచే నిధులు విడుదలకానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం పథకం అమలు కానుంది. అడ్మిషన్లు పూర్తి అయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమకానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఈరోజు అర్ధరాత్రికి ప్రభుత్వం జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలిసిందే. ఇక తల్లి వందనం నిధుల విడుదల చేయాలన్న నిర్ణయంతో ఇచ్చిన మాటను నిలుపుకుంది కూటమి సర్కార్.

**మహిళా మణులకు కానుకగా : మంత్రి లోకేష్**

విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో మహిళా మణులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు చేస్తూ సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ ‘తల్లికి వందనం’ పథకం అందుతుందని తెలిపారు. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుందన్నారు. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం ఇస్తామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం, తల్లికి వందనం అమలుతో ముఖ్యమైన మరో హామీ నెరవేర్చింది అంటూ మంత్రి లోకేష్ వెల్లడించారు.

## న్యాయవ్యవస్థలో సంస్కరణలు

ప్రజలు తమకు న్యాయం కావాలన్నా లేదా తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్నా న్యాయవ్యవస్థను ఆశ్రయిస్తారు. ప్రజాస్వామిక వ్యవస్థలో అంతటి కీలకపాత్ర పోషించే న్యాయవ్యవస్థ కడిగిన ముత్యంలా స్వచ్ఛంగా ఉండాలి. ధర్మాసనాలను అధిష్ఠించే న్యాయమూర్తులు నిఖార్సైన నిజాయితీపరులై ఉండాలి. నిష్పక్షపాతంగా తీర్పులు చెప్పే నియమబద్ధులై ఉండాలి. అనుమానాలకు అతీతంగా సమున్నతంగా నిలవాలి. అప్పుడే న్యాయవ్యవస్థకు అర్థం, పరమార్థం. కానీ, కారణాలు ఏవైతేనేం కాలక్రమంలో కొన్ని అనౌచిత్యాలు దూరిపోయాయి. కొంత మకిలి వచ్చి చేరిందనేది నిర్వివాదాంశం. ఇక్కడ మనకు ప్రధానంగా కనిపించేవి రెండు అంశాలు. ఒకటి, ధనవ్యామోహం, రెండు పదవీ లాలస. వీటి గురించిన ఉదాహరణలు వెతికేందుకు మనం మరీ సుదూర గతంలోకి వెళ్లాల్సిన పని లేదు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం ప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. కొంతకాలం క్రితం ఓ ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ అనంతరం రాజ్యసభ సభ్యుడయ్యారు. ఓ హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా చేసిన రెండు రోజులకే కేంద్ర పాలకపక్షంలో చేరి ఎంపీగా గెలుపొందారు. వీటిని పూర్తిగా ఇటీవలి కాలపు వ్యవహారాలుగా చూడరాదు. సమీప గతంలో కొంత తీవ్రత పెరిగింది. సందేహాతీతంగా ఉండాల్సిన న్యాయమూర్తుల ప్రవర్తనను ఇలాంటి ఘటనలు ప్రశ్నార్థకం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. న్యాయవ్యవస్థ ఈ అపనమ్మకాలను తొలగించేందుకు కొన్ని చొరవలు చేపడుతున్నది. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా తన పదవీకాలం చివరలో చేపట్టిన చర్యల గురించి ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. న్యాయమూర్తులు తమ ఆస్తులను వెల్లడించాలని ఎప్పుడో చేసిన తీర్మానం దుమ్ము దులిపి ఆయన అమల్లోకి తెచ్చారు. పాక్షికంగానైనా జాబితా విడుదల అయ్యింది. మిగిలిన వివరాలు త్వరలో వెల్లడవుతాయనే హామీని ఆ జాబితాకు జతచేశారు కూడా. కాగా ఉన్నత న్యాయస్థానాల నియామకాలు, బదిలీలను పర్యవేక్షించే కొలీజియం వ్యవస్థపైనా పారదర్శకత లోపించిందనే విమర్శలు



ఎదురవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు రూపొందించిన ఈ వ్యవస్థ విధివిధానాల గురించిన సమాచారాన్ని, ఎంపికలు జరిగిన తీరుతెన్నులను సుప్రీంకోర్టు వెల్లడించడం విశేషం. ఈ చొరవల నేపథ్యంలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సాహసోపేతంగా మరో అడుగు ముందుకువేశారు. రిటైరైన తర్వాత తాను ఎలాంటి పదవులు చేపట్టబోనని ఆయన ప్రతిజ్ఞ చేయడం ముదావహం. అంతేకాకుండా న్యాయమూర్తులు రాజకీయ పదవుల్లో చేరడమనేది వారి తీర్పులపై ‘ఇతర ప్రభావాల’ గురించిన అనుమానాలు కలిగిస్తుందని ఆయన కుండబద్దలు కొట్టినట్టు ప్రకటించారు కూడా. ఇలా సర్వోన్నత న్యాయస్థానం పారదర్శకత దిశగా అడుగులు వేస్తుండటం ప్రశంసించదగ్గ విషయమే. అయితే ఇవి మాత్రమే న్యాయవ్యవస్థ సచ్ఛీలతకు నూరుశాతం హామీనిస్తాయని చెప్పలేం. ఆదర్శాలు అంతిమ ఫలితాలు సాధిస్తాయా? అనేది సమస్య. రిటైర్మెంట్ తర్వాత న్యాయమూర్తుల వ్యవహార సరళి గురించి రాజ్యాంగం ఏమీ చెప్పకపోవడమే దీనికి కారణం. మాజీ న్యాయమూర్తులు ఏ న్యాయస్థానం ముందూ న్యాయవాదిగా హాజరుకావొద్దని నిషేధించిన 124(7) అధికరణం వారు ప్రభుత్వ పదవులు చేపట్టవచ్చా, లేదా? అనే విషయమై ఏమీ చెప్పలేదు. ఈ సమస్యను ఆదిలోనే గుర్తించిన లా కమిషన్ తన 14వ నివేదిక (1958)లో న్యాయమూర్తులు ప్రభుత్వ పదవులు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించాలని సిఫారసు చేసినప్పటికీ అది ఇప్పటిదాకా కార్యరూపం దాల్చలేదు. పోనీ రెండింటి మధ్య చట్టబద్ధంగా ‘సబబైన విరామం’ (కూలింగ్ ఆఫ్ పీరియడ్) ఏదైనా ఉందా? అంటే అదీ లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అమెరికాలో ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులు పూర్తి జీవితకాలం పదవిలో కొనసాగే సంప్రదాయం అమలవుతున్నది. మన దేశంలోనూ ఈ తరహా మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అదే విధంగా తప్పు చేసిన న్యాయమూర్తులపై చర్యలు తీసుకునే విషయంలో పైస్థాయి, కింది స్థాయి వారి విషయంలో భారీగా తేడాలున్నాయి. స్థానిక న్యాయస్థానాల జడ్జీలపై చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేనప్పటికీ ఉన్నత న్యాయస్థానాల జడ్జీలపై చర్య ఎంత సంక్లిష్టంగా ఉంటుందో మనకు ఇటీవలి కాలంలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఉదంతంతో మరోసారి అనుభవంలోకి వచ్చింది. ఈ సమస్యలన్నీ కూడా సంస్కరణల ఆవశ్యకతను ఎత్తిచూపుతున్నాయి. ఇందుకు న్యాయవ్యవస్థ, శాసనవ్యవస్థ సమన్వయంతో వ్యవహరించాలి. న్యాయవ్యవస్థ విశ్వసనీయత పెంచేందుకు చీఫ్ జస్టిస్ గవాయ్ తొలి అడుగు వేయడం అభినందనీయం.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## జాతిని నడిపిస్తున్న ఆలోచనే మోదీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఆయన పాలనను పర్యాలోచన చేస్తే భారత రాజకీయాల్లో మోదీ రంగప్రవేశం తర్వాత కొత్త శకం మొదలైందని అనిపిస్తుంది. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయిన తర్వాత ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడంతో ఒక ఆర్థిక వ్యవస్థగా దేశం రూపురేఖలు మారినట్లే, మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఒక రాజకీయ, సామాజిక వ్యవస్థగా దేశం తీరుతెన్నులు మారాయన్న అభిప్రాయం కలుగుతుంది. పీవీ ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల ప్రభావం ప్రతి రంగంలోనూ ఇప్పుడు కనపడుతోంది. మనుషుల జీవన ప్రమాణాలు మాత్రమే కాదు, మానవ సంబంధాలు కూడా మారిపోయాయి. మార్కెట్ శక్తులు మనిషి ఆలోచనలను పసిగట్టి తమకు అనుకూలంగా మార్చుకునే పరిస్థితి ఏర్పడింది. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు పెరిగిపోయాయి. నరేంద్ర మోదీ ఈ పరిస్థితుల్లో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మార్పుకు చోదకశక్తిగా తనను తాను ప్రకటించుకున్నారు. మోదీ మార్కెట్‌ను సృష్టించలేదు. మార్కెట్‌కు అనువుగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. దేశంలో పెరుగుతున్న యువ జనాభా, టెక్నాలజీ, ముఖ్యంగా సోషల్ మీడియా విప్లవం, పట్టణీకరణ దేశ రాజకీయ క్రీడ స్వరూప స్వభావాలను మార్చి వేశాయి. ఈ క్రీడలో మోదీ నిష్ణాతుడుగా నిరూపించుకున్నారు. పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను కొనసాగిస్తూనే రాజకీయ, సామాజిక వ్యవస్థలపై పట్టు బిగించడం ప్రారంభించారు. క్రమంగా దేశ రాజకీయాలన్నీ తన చుట్టూ తిరిగేలా చేసుకున్నారు. మోదీ ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలా అన్న మీమాంసలో ప్రతి రాజకీయ పార్టీ పడే పరిస్థితి ఏర్పడింది. సామాజిక వ్యవస్థలపై, సామూహిక చేతనపై ఒక బలమైన భావజాలం ప్రభావం చూపేందుకు మోదీ కారణమయ్యారు. ఇద్దరు వ్యక్తులు ఈ దేశం గురించి మాట్లాడుకుంటే నరేంద్రమోదీ అన్న వ్యక్తి పేరు దొర్లక తప్పని పరిస్థితిని ఆయన కల్పించారు. మోదీ దుర్మార్గుడని తీర్మానిస్తూ బలంగా ద్వేషించే వారు ఒక వర్గం అయితే, మోదీ అంతటి దేశభక్తుడు, జాతీయవాది మరొకరు లేరని బలంగా ఆరాధించేవారు మరో వర్గంగా చీలిపోయారు. తనను విమర్శించినా విస్మరించలేని పరిస్థితిని మోదీ కల్పించుకున్నారు. 'బలమైన నాయకులు సాధారణంగా జాతీయవాదాన్ని తమ రాజకీయంగా ప్రకటిస్తూ తమ చుట్టూ ఒక వ్యక్తిగతమైన ఆకర్షణను సృష్టించుకుంటారు. ఈ దేశ సమస్యల్ని పరిష్కరించగల సామర్థ్యం తమకే ఉన్నదని, తామేది చేసినా దేశం కోసమే చేశామనే అభిప్రాయాల్ని కల్పించే ప్రయత్నిస్తారు. ప్రజాస్వామ్యం పట్ల అవిశ్వాసం ఉన్నా, తాము ప్రజాస్వామికంగానే వ్యవహరిస్తున్నామని జనం భావించేలా చేస్తారు..' అని ప్రముఖ బ్రిటిష్ జర్నలిస్టు గిడియన్ రాక్ మన్ అన్నారు. నిజానికి ఈ విశ్లేషణ మోదీకి మాత్రమే కాదు, దేశంలో అనేకమంది నేతలకు కూడా వర్తిస్తుంది. అయితే మోదీ ప్రభావం ఇప్పటి వరకూ మన దేశం చూసిన నేతలకంటే విస్తృతమైనదే కాదు, భిన్నమైనది కూడా. తాను అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైనా తన ఆమోదయోగ్యత, ప్రభావం తగ్గలేదని మోదీ నిరూపించుకున్నారు. అలా తగ్గలేదని నిరూపించుకునేందుకు ఆయన మొత్తం పార్టీ వ్యవస్థనూ, ప్రభుత్వ యంత్రాంగాన్నీ మాత్రమే కాదు, అనేక సంస్థల్నీ, వ్యక్తుల్నీ, మీడియాను ఉపయోగించుకుంటుండవచ్చు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ రాకపోయినా ఇవాళ పార్టీ మొత్తం తన చుట్టూ కేంద్రీకృతం కావడమే కాదు. తన మిత్రపక్షాలుగా భావిస్తున్న వారిని కూడా తన చుట్టూ దృష్టి సారించేలా చేసుకోగలిగారు. అంతేకాదు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఆత్మరక్షణలో పడిపోయి తనను నిత్యం విమర్శించకుండా ఉండలేని పరిస్థితిని కల్పించుకున్నారు. అయిష్టంగానైనా కొన్ని పార్టీలు భజన చేసే పరిస్థితి కల్పించుకున్నారు. అలా చేసుకోగలగడమే ఆయన బలమైన నాయకత్వ లక్షణానికి నిదర్శనం. బలమైన చర్యలు తీసుకోని వారు బలమైన నాయకులు కాలేరు. ఒక్కోసారి ఆ బలమైన చర్యలు బెడిసికొట్టవచ్చు, కాని ఆ పరిస్థితులను కూడా తనకు అనుకూలంగా తిప్పుకుని వ్యతిరేకతా పవనాలకు ఎదురొడ్డి పైకి లేవగల శక్తి తనకున్నదని మోదీ రుజువు చేసుకున్నారు. గత 11 సంవత్సరాలలో మోదీ ఎంతో ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. రెట్టింపు కంటే ఎక్కువ ధరలకు రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేశారన్న విమర్శల్ని ఎదుర్కొన్నారు. వేలాది రైతులు సాగు చట్టాలకు వ్యతిరేకంగా నెలల తరబడి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. భూసేకరణ చట్టాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. సమాచార హక్కు చట్టాన్నీ నీరుకార్చారన్న విమర్శలూ ఎదుర్కొన్నారు. జీఎస్టీ విధించిన తీరు కూడా వివాదాస్పదమయింది. పెగాసస్ నిఘా సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రతిపక్షాల కదలికల్ని పసికట్టారన్న ఆరోపణలూ ఎదురయ్యాయి. భయంకరమైన కరోనా అగ్నిపరీక్షగా మారింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పడిపోయినా సరే పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గకపోవడం, రూపాయి విలువ దారుణంగా పడిపోవడం, ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకోవడం, పార్లమెంట్‌లో కీలక బిల్లులను చర్చలు లేకుండా ఆమోదించడం, పార్లమెంట్ నూతన భవన ప్రారంభాన్ని, అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠను తానే నిర్వహించడం కూడా చరిత్ర పుటల్లో నమోదయ్యాయి. ఇక వ్యవస్థలపై పట్టు సాధించేందుకు చేసిన ప్రయత్నాలూ, ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా ఈడీ, సీబీఐ వంటి సంస్థల్ని ప్రయోగించడం కూడా జనం చర్చల్లో రాకమానలేదు. ఎన్నికల బాండ్ల పేరుతో అధికార పార్టీ పారదర్శకత లేకుండా భారీ ఎత్తున నిధులు సేకరించడాన్ని సుప్రీంకోర్టే తప్పు పట్టింది. చివరకు పాకిస్థాన్‌పై యుద్ధం ప్రారంభించి నాలుగు రోజుల్లో కాల్పుల విరమణ ప్రకటించడం మోదీ

## ట్రంప్ 'ఫెడరల్' పరీక్ష!



వలసలను అరికట్టి తీరతానని వాగ్దానం చేసి గద్దెనెక్కిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందుకోసం ఎంతకైనా తెగించేందుకు సిద్ధపడుతున్నారు. క్యాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్‌ఏంజెలెస్ నగరంలోని ఒక ప్రాంతంలో అక్రమ వలసదారుల ఏరివేతకు వచ్చిన ప్రతిఘటన సాకుతో ఆరున్నర దశాబ్దాల తర్వాత ఆ రాష్ట్రం అనుమతి లేకుండా ఆదివారం కేంద్ర బలగాలను పంపారు. డెమాక్రటిక్ ఏలుబడిలోని ఆ రాష్ట్రానికి అలా సవాలు విసిరారు. దీన్ని తీవ్రంగా తప్పుబట్టిన గవ ర్నర్ గావిన్ న్యూసమ్‌ను అరెస్టు చేయిస్తానని, ఆ రాష్ట్రానికి నిధులు నిలిపేస్తానని హెచ్చరించారు. అందుకు ప్రతిగా క్యాలిఫోర్నియా నుంచి పన్నుల రూపంలో ఫెడరల్ ప్రభుత్వానికి వెళ్లే 8,000 కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేస్తామని న్యూసమ్ జవాబిచ్చారు. అంతేకాదు... చట్టవిరుద్ధంగా ఫెడరల్ బలగాలను పంపిన ట్రంప్ తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు. మొత్తానికి అమల్లో ఉన్న వలస విధానంపై కొన్నేళ్లుగా అంతర్గతంగా రాజుకుంటున్న అసంతృప్తి క్యాలిఫోర్నియాలో భళ్లున బద్దలైంది. నాలుగు లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో సొంతంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోనే నాలుగో స్థానాన్ని ఆక్రమించగలిగిన క్యాలిఫోర్నియాలో అపరిమితమైన సంపద ఉన్నట్టే దాన్ని ఆశ్రయించి వలసలూ అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా మెక్సికో నుంచి ఏటా వచ్చే వేలాదిమంది అక్కడ చిన్నాచితకా పనులు చేసుకుంటూ పొట్టపోసుకుంటారు. స్థానికంగా ఉండే శ్వేత జాతి అమెరికన్లకు ఈ వలసలపై ఆగ్రహావేశాలున్నాయి. దీన్ని సకాలంలో సరిచేయటంలో డెమాక్రాట్లు విఫలమైన కారణంగానే ట్రంప్ వంటి దూకుడైన నేత అమెరికా రాజకీయాల్లో ఆవిర్భవించారు. వర్తమాన స్థితిని ఇలాగే కొనసాగనీయదల్చుకుంటే ట్రంప్ ప్రత్యేకతేముంది? దీన్ని సాకుగా తీసుకుని మరింత ముందుకు చొచ్చుకుపోయేందుకు ఆయన రెడీ అయ్యారు. అలబామాలో పౌర హక్కుల యాత్రకు అక్కడి ప్రభుత్వం ఆటంకం కలిగించవచ్చునన్న సంశయంతో ఆరున్నర దశాబ్దాల క్రితం అప్పటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ గవర్నర్ అనుమతి లేకుండా ఫెడరల్ బలగాలను పంపారు. ఇంకా వెనక్కివెళ్తే 1860ల్లో అప్పటి అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ఈ మాదిరే బలగాలను తరలించిన ఉదంతం ఉంది. ఎన్నడో 1807లో అమెరికాలో తిరుగుబాటు చట్టాన్ని రూపొందించారు. ఏ రాష్ట్రమైనా ఫెడరల్ ప్రభుత్వంపై తిరగబడి ఆత్యయిక స్థితి ఏర్పడితే మెరైన్‌లను రంగంలోకి దించి వాటిని అణిచేయటం దీని ఉద్దేశం. అప్పట్లో అంతర్యుద్ధాలూ, కొన్ని రాష్ట్రాలు జట్టుకట్టి ఫెడరల్ సర్కారుపై తిరుగుబాటుకు సిద్ధపడటం వగైరా పరిస్థితులను ఎదుర్కొనటానికి ఈ చట్టం తీసుకొచ్చారు. అయితే ఈ అరవయ్యేళ్లలోనూ ఫెడరల్ బలగాలను పంపాల్సిన సందర్భాలు రాలేదని కాదు. 1992లో రోడ్నీ కింగ్ అనే నల్లజాతీయుణ్ణి అత్యంత దారుణంగా హింసించిన కేసులో పోలీసులు నిర్దోషులని తీర్పు వెలువడినప్పుడు ఇదే లాస్ ఏంజెలెస్ దాదాపు వారంరోజుల పాటు అట్టుడికిపోయింది. 50 మంది మరణించటంతో పాటు వందలాది భవంతులు ధ్వంస మయ్యాయి. వేలాది కార్లకు నిప్పుపెట్టారు. ఇప్పుడలా కాదు. నగరంలోని ఒక బ్లాక్‌లో దాదాపు 200 మంది మెక్సికన్ కార్మికులు ఆదివారం ఆందోళనకు దిగారు. కార్లు తగలబెట్టడం, లూటీలు, ఫెడరల్ భవంతులపై రాళ్లు రువ్వటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. క్యాలిఫోర్నియా పోలీ సులే చాలావరకూ అదుపులోకి తెచ్చారు. ఆ ఆందోళన పెద్దగా విస్తరించింది కూడా లేదు. కానీ ట్రంప్ దీన్ని వదలదల్చుకోలేదు. 2020లో తన తొలి ఏలుబడి కాలంలో నల్లజాతీయుడు జార్జి ఫ్లాయిడ్‌ను శ్వేతజాతి పోలీసులు ఊపిరాడకుండా చేసి హతమార్చిన ఉదంతం సమయంలో తీవ్ర హింస చెలరేగినా ట్రంప్ ముందుకు కదల్లేకపోయారు. ఆనాటి రక్షణమంత్రి మార్క్ ఏస్పర్, సైనిక బలగాల చీఫ్, అటార్నీ జనరల్ ఫెడరల్ బలగాలను పంపటం ప్రమాదకరమని వారించారు. అందుకే ఈసారి అలాంటివారిని దూరంకొట్టి నిర్విచక్షణగా తనకు మద్దతునిచ్చేవారిని చేరదీశారు. ఇప్పుడు క్యాలిఫోర్నియాకు కేంద్ర బలగాలను పంపాలని నిర్ణయించగానే రక్షణమంత్రి హెగ్సెత్, అటార్నీ జనరల్ బోండీ మద్దతుగా నిలిచారు. ట్రంప్ పని సులభమైంది. రెండోసారి అధికారంలోకొచ్చాక చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలన్న విధానాన్ని ట్రంప్ పాటిస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్ నరమేధాన్ని నిరసిస్తూ విశ్వవిద్యాలయాల్లో చెలరేగిన ఉద్యమం విషయంలో ఆయన ఏం చేశారో ప్రపంచమంతా చూసింది. అందులో పాల్గొన్నవారిని దేశద్రోహులుగా పరిగణించి, సంకెళ్లువేసి జైళ్లకు తరలించటం, దేశం నుంచి గెంటేయటం రివాజుగా మారింది. ప్రస్తుత క్యాలిఫోర్నియా అల్లర్లపైనా ఆయన ఆ వైఖరే తీసుకున్నారు. అసలు తిరుగు బాటు చట్టం అమలును ప్రకటించకుండానే, గవర్నర్‌కు వర్తమానం పంపకుండానే 2,000 మంది బలగాలను అక్కడికి తరలించటం అమల్లోవున్న సంప్రదాయాలను ధిక్కరించటమే! ఏ పార్టీకి చెందిన దేశాధ్యక్షులైనా గతంలో ఇలాంటి దుస్సాహసానికి దిగలేదు. కానీ ఉన్న అధికారాలను మాత్రమే కాదు... ఎక్కడాలేని, ఏనాడూ ఎవరూ వినియోగించని అధికారాలను సైతం దబాయించి అమలు చేయించే నైజం ట్రంప్‌ది. లాస్ ఏంజెలెస్ అల్లర్ల వంటివి ట్రంప్‌కు చేజేతులా ఆ అవకాశాన్నిస్తున్నాయి. అక్కడ చెలరేగిన హింస, అందులో మెక్సికన్ జాతీయ జెండాల ప్రదర్శన స్థానికుల్లో ఆగ్రహావేశాలను రగిలించాయి. విద్వేషాన్ని పెంచాయి. హింసతో దేన్నయినా సాధించు కోవచ్చన్న మనస్తత్వం వికటిస్తుందని ఉద్యమకారులు తెలుసుకోవటం అవసరం. పరిస్థితిని అదుపు చేయటానికి క్యాలిఫోర్నియా ప్రభుత్వానికి సహకరించటమే వారికి శ్రేయస్కరం.

## ఆ రాష్ట్రం మరోసారి భగ్గుమంది.



తుపాను ముందర ప్రశాంతత అంటే ఇదేనేమో! కొద్దివారాలుగా మణిపుర్ కొంత ప్రశాంతంగా ఉందని భ్రమిస్తున్నంత సేపు పట్టలేదు... ఆ రాష్ట్రం మరోసారి భగ్గుమంది. గత రెండేళ్ళుగా జాతి ఘర్షణల మధ్య చిక్కుకొని విలవిలలాడుతున్న ఈశాన్య రాష్ట్రం మళ్ళీ పతాక శీర్షికలకు ఎక్కింది. 2023 అల్లర్ల వేళ అనేక నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలను ఎదుర్కొంటున్న మైతేయ్‌ల ర్యాడికల్ సంస్థ 'అరంబై తెంగోల్' (ఏటీ) నేత కనాన్ సింగ్‌ను సీబీఐ అరెస్ట్ చేయడంతో ఆదివారం ఉద్రిక్తత పెచ్చరిల్లింది. భగ్గుమన్న నిరసనల మధ్య రాష్ట్రంలో పలుచోట్ల కర్ఫ్యూ, అయిదు రోజుల పాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించాల్సి వచ్చింది. వివిధ పార్టీల ఎమ్మెల్యేలు 23 మంది ఆదివారం వెళ్ళి, గవర్నర్‌ను కలసి పరిస్థితిని వివరించి, సామరస్యపూర్వక పరిష్కారానికై అర్థించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వెరసి, కేంద్రం సుదీర్ఘ జాప్యం తర్వాత ఫిబ్రవరిలో ఎట్టకేలకు అసమర్థ బీరేన్ సింగ్ సర్కార్‌ను తప్పించి రాష్ట్రపతి పాలన విధించిందన్న మాటే గానీ, మణిపుర్‌ను యథాపూర్వ స్థితికి తీసుకురాలేకపోయింది. తాజా పరిణామాలే అందుకు నిలువెత్తు నిదర్శనం. మైతేయ్‌లకు ఎస్టీ హోదాను ఇవ్వడాన్ని కుకీ వర్గ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించడం రెండేళ్ళ క్రితం జాతుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఆర్థిక ప్రయోజనాలు, భూయాజమాన్యంపై అసలే దీర్ఘకాలంగా రెండు వర్గాల మధ్య నెలకొన్న అసంతృప్తి ఆ తాజా పరిణామంతో మరింత చిచ్చు రేపింది. అలా 2023 మే 3 నుంచి రాష్ట్రం అక్షరాలా తగలబడుతూనే ఉంది. ఈ ఘర్షణల వల్ల 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. బీరేన్ సింగ్ సారథ్యంలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల రీత్యా ఒక వర్గానికి కొమ్ము కాస్తూ, పక్షపాతధోరణితో వ్యవహరించినట్టు ఆది నుంచీ ఆరోపణలున్నాయి. చివరకు భద్రతా దళాలు సైతం మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడినట్టు వార్తలొచ్చినసంగతి మర్చిపోలేం. ప్రజలు, ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా, బీరేన్‌ను మార్చడానికి ఇష్టపడని బీజేపీ అధిష్ఠానం తీరా గత ఫిబ్రవరిలో ఆయనను పక్కకు తప్పించినా పుణ్యకాలం గడిచిపోయింది. 2022 ఫిబ్రవరి నాటి ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ మద్దతు కూడగట్టుకొని అధికారం చేపట్టినా, పట్టుమని పదిహేను నెలలకే రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. మొత్తం 60 మంది సభ్యు లున్న మణిపుర్ అసెంబ్లీలో నిజానికి బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలున్నారు. రాష్ట్రం అతలాకుతల మవుతున్న వేళ... బీరేన్ స్థానంలో అన్ని వర్గాలకూ అనుకూలుడైన కొత్త వ్యక్తిని సీఎం కుర్చీలో కూర్చోబెట్టి, రాష్ట్రపతి పాలనను నివారించి ఉండవచ్చు. కానీ, సీఎం అభ్యర్థిపై సొంత పార్టీలోనే ఏకాభిప్రాయం కుదరలేదు. పైగా, కుకీ%-%జో వర్గానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు ఏడుగురు ఘర్షణలు మొదలైన నాటి నుంచి సభకు దూరంగా ఉండడం ఆ పార్టీకి తలనొప్పిగా తయారైంది. చివరకు, ఘర్షణలు మొదలైన 21 నెలల తర్వాత రాష్ట్రపతి పాలనే శరణ్యమైంది. కానీ, అప్పటికే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. ఈశాన్య భారత అభివృద్ధికి తామే బాటలు వేస్తున్నామంటున్న పాలక పార్టీ మణిపుర్ వ్యవహారాన్ని సరైన రీతిలో చక్కదిద్దలేకపోయిందన్న శాశ్వత అప్రతిష్ఠను మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్రపతి పాలన విధించినా, పర్వత ప్రాంత రాష్ట్రంలో పరిస్థితి నేటికీ నివురు గప్పిన నిప్పులానే ఉందని శని, ఆదివారం నాటి ఘటనలు మరోమారు ఋజువు చేశాయి. అక్కడి ఉద్రిక్తతను ప్రపంచానికి నివేదిస్తున్న విలేఖరులు సైతం శనివారం భద్రతా బలగాల దాడికి గురయ్యారు. పాత్రికేయులపై రాష్ట్రంలో పదే పదే జరుగుతున్న దాడులకు నిరసనగా చివరకు సోమవారం మణిపుర్‌లోని ప్రధాన పత్రికలన్నీ తమ పేపర్‌లో సంపాదకీయ స్థానాన్ని ఖాళీగా వదిలేశాయి. పత్రికలన్నీ సమష్టిగా నిలిచి ఇలా అరుదైన రీతిలో తమ నిరసన తెలియ జేయడం ఓ బలమైన సందేశం. మణిపుర్‌లో ఇప్పటికీ మామూలు పరిస్థితులు లేవనడానికి ప్రతీక. అసలు రెండేళ్ళ క్రితం ఘర్షణలు చెలరేగగానే ఆ ఏడాది జూన్ 4న కేంద్రం ముగ్గురు సభ్యుల విచారణ సంఘం వేసింది. పదే పదే పొడిగింపుల ప్రహసనంతో సదరు సంఘం కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ దాకా దేకింది. అప్పటికైనా ఆ సంఘం కొత్తగా తేల్చేదేమిటో, దాని నివేదికతో ఒరిగేదేమిటో చెప్పలేం. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని 2023 ఆగస్టులో సుప్రీమ్ కోర్ట్ వ్యాఖ్యానించినా మన ఏలికలకు చీమ కుట్టినట్టయినా లేదు. నష్టనివారణలో చిత్తశుద్ధి కరవైంది. రాష్ట్రపతి పాలనతో పరిస్థితి మెరుగువతుందనుకుంటే అడియాసైంది. గవర్నర్ సైతం ఇంఫాల్ విమానాశ్రయం నుంచి ఇంటికి హెలికాప్టర్‌లో వెళ్ళాల్సిరావడం దిగ్భ్రాంతికరం. సాక్షాత్తూ బీజేపీ ఎంపీ ఒకరు 2020లో స్థాపించిన 'ఏటీ' సాయుధ పౌరసైన్యంగా మారి హింసకు పాల్పడి, ఆయు ధాలను కొల్లగొట్టినట్టు కథనం. ఎవరెన్నిమార్లు అభ్యర్థించినా, ఇప్పటికీ ఆయుధాలను అప్పగించ లేదు. రేపు అవి మరే నేరగాళ్ళ చేతిలో పడి, ఎక్కడకు దారి తీస్తాయో ఊహించలేం. గతంలో పలు తీవ్రవాద వర్గాలు నిషేధానికి గురైనా, ఇప్పటికీ ఏటీని ఎందుకు నిషేధించలేదంటే జవాబూ లేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని పెదవి విప్పకపోవడం, ప్రపంచమంతా తిరుగుతున్నా ఈశాన్యంలో పర్యటించి భరోసా ఇవ్వకపోవడం సమర్థించలేం. ఇప్పటికైనా తీవ్రతను గుర్తించి, విభిన్న వర్గాల మధ్య సామరస్యానికి కృషి చేయాలి. హింస కన్నా అభివృద్ధి ముఖ్యమని నచ్చజెప్పాలి. వేలాది సగటు మణిపురీలు అనేక నెలలుగా శరణార్థి శిబిరాల్లో తలదాచుకోవాల్సి రావడం అన్ని పార్టీల సమష్టివైఫల్యం. ఇది ఇలాగే కొనసాగితే మానవత్వానికే మాయనిమచ్చ.

## కేజీ చదువులు.. పీజీ ఫీజులు...!

ఖమ్మం నగరంలో ఈ మధ్యకాలంలో ఇంటర్నేషనల్ స్కూల్ పేరిట ప్రారంభమైన ఓ విద్యా సంస్థ నర్సరీకే లక్షల రూపాయలకు పైగా వసూలు చేస్తుందంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలే లక్ష్యంగా ఏర్పడ్డ ఈ విద్యాసంస్థ కిండర్ గార్టెన్ చదువులకు పీజీ లెవల్లో ఫీజులు వసూలు చేయడం విస్మయం గొలుపుతుంది. యాజమాన్యాలు క్లాసులు చెప్పడానికి విద్యా సంస్థలను నెలకొల్పుతున్నాయా? లేదా కాసుల కోసం విద్యావ్యవస్థను వ్యాపారంగా మారుస్తు న్నాయా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా...

మహానగరాలతో పాటు జిల్లా కేంద్రాల్లో కూడా విద్య వ్యాపారంగా మారడంతో గల్లీకో స్కూల్ వెలుస్తోంది. వీటి అనుమతులు విషయం ఎలా ఉన్నా.. 90 శాతం స్కూళ్లు అసలు పేరుతో పాటు తోక పేర్లు తగిలించుకుని నడుస్తున్నవే.

ఆ స్థాయి విద్య దొరుకుతుందా?

కులగణన ఆలస్యం ఇందుకేనా?

ఒకప్పుడు ఇంటర్నేషనల్ స్కూళ్లు కేవలం మహానగరాలకే పరిమితమైతే.. ప్రస్తుతం అన్ని జిల్లా కేంద్రాల్లో ఇంటర్నేషనల్ స్కూళ్లతో పాటు రకరకాల పేర్లు తగిలించుకుని వేల నుంచి లక్షలాది రూపాయలు గుంజుతున్నాయన్నది నిర్వివాదాంశం. వీటికి తోడు తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలనుకునే పేద, మధ్య తరగతి కుటుంబాల తల్లిదండ్రులు ఈ స్కూళ్లలో తమ పిల్లలను చేర్పించగలరా? ఇంతకీ ఈ స్కూళ్లలో ఇంటర్నేషనల్ స్థాయి విద్య దొరుకుతుందా? ఆ స్టేచర్ ఉన్న ఉపాధ్యాయ బృందం ఉంటుందా? అంటే కష్టమే.. యాజమాన్యాలు ఏర్పాటు చేసిందే ఫైనల్. ప్రత్యేకంగా ఇంటర్నేషనల్ స్థాయి సిబ్బంది పర్యవేక్షణ ఏమీ ఉండదు. నగరాలు, జిల్లా కేంద్రాలలో ఇంటర్నేషనల్ పేరిట నడుస్తున్న అనేక స్కూళ్లలో కనీస సదుపాయాలు కూడా లేకుండానే నిర్వహిస్తున్నారు.

నేలకొరిగిన వైద్య శిఖరం

అడ్మిషన్లు లేవంటూనే..

సహజంగా విద్యా సంవత్సరం జూన్ రెండో వారంలో ప్రారంభమవుతుంది. అడ్మిషన్లు కూడా ఒక నెల ముందుగానో, లేదా ఎండాకాలం సెలవుల అనంతరమూ ఉంటాయి. కానీ రాష్ట్రంలో పేరుమోసిన అనేక విద్యాసంస్థలలో ఆరు నెలలు ముందుగానే అడ్మిషన్లు పూర్తయ్యాయని అక్కడి స్టాఫ్ చెప్పడం విడ్డూరంగా ఉంటుంది. అడ్మిషన్ల కోసం వచ్చే పేరెంట్స్‌ను మానసిక సంఘర్షణకు గురయ్యేలా చేసి ఒక్క క్షణం సమయం కూడా ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు అడ్మిషన్ కావాలంటే ఏదో ఒక కోటా కింద ఒకటో, రెండో సీట్లు ఉన్నాయని, వెంటనే అడిగినంత డబ్బు చెల్లిస్తే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పి పక్కా వ్యాపారంగా మార్చేస్తున్నాయి. ఇంటర్నేషనల్, డిజీ, హైటెక్, ఒలింపియాడ్, ప్లే, స్మార్ట్, టెక్నో లాంటి పేర్లలో విద్యా వ్యాపారం చేస్తున్న స్కూళ్లు ప్రతీ ఏటా దూసుకుపోతుంటే దశాబ్దాలుగా కొనసాగుతున్న చిన్న స్కూళ్ల పరిస్థితి మాత్రం దారుణంగా తయారైంది. 2014 - 2015లో తెలంగాణలో సుమారు 15,069 ప్రైవేట్ పాఠశాలలుంటే 2023-24 నాటికి వాటి సంఖ్య 12, 126కు పడిపోయింది. అంటే దాదాపు 2,943 స్కూళ్లు పోటీ ప్రపంచంలో తట్టుకోలేక, హైఫై సౌకర్యాలు ఏర్పాటు చేయలేక మూతపడిపోయాయి.

చదువు అవసరమే.. కానీ అది పిల్లలకు అర్థం అవుతుందా?

ఒక్క విద్యార్థిని పాఠశాలనే మార్చేసింది..

ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం కీర్తన అనే నాలుగో తరగతి చదువుతున్న ఒక్క విద్యార్థిని మాత్రమే ఉండేది. ఆ విద్యార్థిని కోసం విధుల్లో ఒక టీచర్, ఇద్దరు సిబ్బంది పనిచేసేవారు. ఏడాదికి ఒక్క విద్యార్థి కోసం ప్రభుత్వం 12.84 లక్షల రూపాయలు ఖర్చుచేసేది. ఈ విషయం వెలుగులోకి రావడంతో అక్కడి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ విద్యా సంవత్సరం దాదాపు 6 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రహరీ, సోలార్ ఫెన్సింగ్, గోడలపై ఆర్ట్స్, 'వీ కెన్ లెర్న్ ఇంగ్లీష్' ల్యాబ్, సెవెన్ సీటర్ ఆటో ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 11 కు చేరింది. తల్లిదండ్రులలో మార్పు రావాలన్న ఆకాంక్షకు 'ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటా' అనే కీర్తన పట్టుదల తోడవడం, ప్రస్తుతం ఆ విద్యార్థిని కారణంగానే అక్కడ పాఠశాల మెరుగులు దిద్దుకుని కొందరు విద్యార్థులు బడి బాట పట్టడం హర్షించదగ్గ విషయం.




ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలి..

ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అడ్డుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పోటీ వ్యవస్థను తట్టుకునే విధంగా హై క్వాలిటీ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను రూపొందించాలి. మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు, ఇంటర్నెట్, లైబ్రరీ, ల్యాబ్స్, మెరుగైన ఫ్యాకల్టీతో పాటు స్మార్ట్ స్కూల్‌గా మార్చి డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయ పోస్టులను మెరిట్ ప్రాతిపదికన నింపాలి. ఆధునిక మెథడాలజీతో ఎప్పటికప్పుడు టీచర్లకు ట్రైనింగ్ ఏర్పాటు చేయాలి. బయోమెట్రిక్ అటెండెన్స్ కంపల్సరీ చేయాలి. ట్యాబ్‌లు, ఆన్‌లైన్ కంటెంట్, ఏఐ ట్యూటర్స్ ఏర్పాటు చేయాలి.

ప్రైవేటు బడులపై నియంత్రణ అవశ్యం

ఇక ప్రైవేటు పాఠశాలల్లో.. ఫీ రెగ్యులేషన్ పారదర్శకంగా ఉండేటట్లు ప్రభుత్వం, అధికారులు చూసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఫీ రెగ్యులేటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. వివిధ రూపాల్లో వసూలు చేసే ఫీజులను నియంత్రించాలి. ప్రతీ ఏటా 5 నుంచి 10 శాతం వరకే ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలి.

# దోమల నివారణ కొరకు ఏసిఎం పిచికారి

## సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య



వేంపల్లె (కదిలించే వార్త) జున్ 11: దోమల నివారణకు ఎసిఎం మందును పిచికారి చేయాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వసతి గృహన్ని, ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహల్లో మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ మందును ను పిచికారి చేశారు. జిల్లా మలేరియా అధికారి మనోరమా ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ మందును పిచికారి చేస్తున్నట్లు చెప్పారు. మలేరియా నివారణ మాసోత్సవాలు సందర్భంగా దోమల నివారణకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యొక్క పని సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త భాస్కర్, వీర నాగమ్మ ఆశా కార్యకర్త శైలజ పాల్గొన్నారు.

# బాబూ ఏడాది పాలనలో ఏమున్నది గర్వకారణం!

## పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) జున్ 11: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఏమున్నదో గర్వకారణం సిఎం చంద్రబాబు చెప్పాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అప్పులు, అపద్ధాలు, అత్యాచారాలు, అతిశయోక్తులు, ఆడంబరాలు మాత్రమే కనిపిస్తున్నట్లు చెప్పారు. ఏడాది కాలంలో రూ 1,58,604 కోట్ల అప్పు చేసి ఆల్ టైమ్ రికార్డు సాధించిందని చెప్పారు. అపద్ధాలు చెప్పడంలో అగ్ర స్థానంలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. నిరుద్యోగ భృతి క్రింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3000 ఇస్తానని అపద్ధం చెప్పి ఇవ్వ లేదని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15000 ఇస్తామని అపద్ధం చెప్పి ఇప్పటివరకు పైసా కూడ తల్లిదండ్రులు ఖాతాలో వేయలేదని చెప్పారు. అన్నదాత సుఖీ భవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ 20,000 లు ఇస్తామని అపద్ధం చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదని తెలిపారు. ఆడ బిడ్డ నిధి క్రింద 19- 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని అపద్ధం చెప్పి ఇప్పటివరకు అ పథకం కూడ అమలు చేయలేదని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అ హామీని కూడ తొంగలో తొక్కినట్లు చెప్పారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85రద్దు చేస్తామని చెప్పి ఇప్పటివరకు రద్దు చేయలేదని విమర్శించారు. ఈ ఏడాది కాలంలో మహిళల పై, బాలికలపై188 అత్యాచారాలు,అత్యాచార హత్యలు జరిగినట్లు చెప్పారు. స్వర్ణాంధ్ర 2047 అంటూ రోజూ సిఎం అతిశయోక్తులు పలుకుతున్నట్లు చెప్పారు. మింగ మెతుకు లేదు కాని మీసాలకు సంపెంగ నూనె అన్నట్లు ఆడంబరాలకు, అట్టహాసాలకు అడ్డే లేదన్నారు. ఈ ఏడాది కాలంలో సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారుల మీద రూ 15,480 కోట్ల అదనపు భారం మోపి వీర బాదుడు బాదడం జరిగిందని చెప్పారు. మండలానికి నాలుగు మద్యం షాపులు నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారైందని చెప్పారు. ఇంటిక్కోక త్రాగుబోతు తయారయ్యాడని చెప్పారు. మూడు జోకర్లు ఆరు కళావర్లుగా జూదం విచ్చల విడిగా సాగుతున్నట్లు చెప్పారు. రాష్ట్రం డ్రగ్స్ ఆంధ్ర ప్రదేశ్ అయ్యిందని చెప్పారు. కూటమి పరిపాలనను సుపరి పాలన అన్నారని దుష్పరిపాలన అంటారని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మాత్రం దానికి రాష్ట్ర వేడుక చేసుకోవడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

# దోమల నివారణ కొరకు ఏ.సి.యం. పిచికారీ

## సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య



పులివెందుల (కదిలించే వార్త) జున్ 11: వేంపల్లి: వేంపల్లి లోని పాలిటెక్నిక్ కాలేజ్ హాస్టల్ మరియు వేంపల్లి లోని ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహాలలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మట్లాడుతూ మలేరియా నివారణ మాసోత్సవాలు సందర్భంగా ముందుస్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాల మేరకు పులివెందుల డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ హాస్టల్ లలో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యొక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త భాస్కర్, వీర నాగమ్మ ఆశా కార్యకర్తల శైలజ పాల్గొన్నారు.

# మృగశిర కార్తె వచ్చేసింది..



పులివెందుల (కదిలించే వార్త) జున్ 11: రోహిణి కార్తె ముగియడంతో మృగశిర కార్తె వచ్చేసింది. సోమవారం నుంచి ఈ కార్తె ప్రారంభం కానుంది. సూర్యుడు ఒక్కొక్క నక్షత్రం సమీపంలో 14 రోజుల పాటు ఉంటాడు. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపంలో ఉంటే ఆ కాలానికి ఆ నక్షత్రం పేరు పెట్టారు. ఆ కాలాన్నే కార్తె అంటారు. ఈ కార్తెలు సౌరమానం ప్రకారం లెక్కించడం వలన గ్రెగేరియన్ క్యాలెండరు ప్రకారం కార్తెలు ఏటా ఒకే తేదీల్లో వస్తాయి. అశ్వినితో ప్రారంభమై రేవతితో ముగిసే కార్తెలు ఇరవై ఏడు నక్షత్రాల పేర్లతో ఉన్నాయి. అవి 1 అశ్వని, 2 భరణి, 3 కృత్తిక, 4 రోహిణి 5 మృగశిర 6 ఆరుద్ర 7 పునర్వసు 8 పుష్యమి 9 ఆశ్లేష 10 మఖ 11 పుబ్బ 12 ఉత్తర 13 హస్త 14 చిత్త 15 స్వాతి 16 విశాఖ 17 అనూరాధ 18 జ్యేష్ఠ 19 మూల 20 పూర్వాషాడ 21 ఉత్తరాషాడ 22 శ్రవణం 23 ధనిష్ట 24 శతభిషం 25 పుర్వాబాధ్ర 26 ఉత్తరాబాధ్ర 27 రేవతి. జూన్ 8న సూర్యుడు మృగశిర నక్షత్రానికి సమీపంలో ఉండడం వలన ఆ రోజునుండి మృగశిర కార్తె ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఎండల వల్ల అల్లాడిపోయిన సమస్త జీవరాశికి మృగశిర కార్తెతో ఊరట కలుగుతుంది. మృగశిర కార్తెను వర్షారం భానికి సూచనగా భావిస్తారు. ఈ కార్తెలోనే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. అందువలన వాతావరణం చల్లబడుతుంది. ఖరీఫ్ సీజన్ ఆరంభమవుతుంది. మృగశిర కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారు. ఈ కాలంలో తొలకరి జల్లులు కురవగానే పొలాలు దున్నడం ప్రారంభిస్తారు. మృగశిర కార్తెను చాలా ప్రాంతాల్లో పండుగలా జరుపుకుంటారు. మృగశిరను మృగం, మిరుగు, మిర్గం అనే పేర్లతో పిలుచుకుంటారు. ఈ రోజున ఇంగువ కలిపిన బెల్లం తిం టారు. ఇంగువ శరీర ఉష్ణోగ్రతను పెంచి వర్షకాలంలో వచ్చే ఇతర వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. మృగశిర నక్షత్ర కూటాన్ని కొందరు మృగం శిరస్సు అని, మృగం అని, మృగ రూపం ధరించిన ప్రజాపతి అని, యజ్ఞోపవీతాన్ని ధరించిన పురుషుడని భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మృగశిర నక్షత్రానికి అధిదేవత చంద్రుడు. వేదం మృగశిర వృతశిరం అని అభిప్రాయ పడింది. పురాణగాధ ప్రకారం మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అనే వృతాసురుడు వరప్రభావం వలన పశువులను, పంటలను నాశనం చేయడం, ప్రకృతి భీభత్సాలు సృష్టించడం. వర్షాలకు అడు పడటం లాంటివి చేస్తుండేవాడు. అతడు మరణం లేకుండా వరం పొందడంచేత ఇంద్రుడు సముద్ర అలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపేస్తాడు. ఆ విధంగా ఇంద్రుడు వృత్రుని సంహ రించి లోకానికి వర్ష దానం చేశాడు. అందుకే ఇంద్రుని వరప్రదాత, వరదేవుడు అని పిలుచుకుం టారు. తూర్పున జ్యేష్ఠ ఉదయించగానే పడమర మృగశిర అస్తమిస్తుంది. అంటే అప్పుడు సూర్యుడు మృగశిరతో కూడి ఉంటాడు. అదే మృగశిర కార్తె ప్రవేశం. మృగశిర ప్రవేశంతో వర్షాలు ఆరంభమై గ్రీష్మతాపం తగ్గి వాతావరణం చల్లబడుతుంది.

# దివంగత పురుషోత్తమరెడ్డి కుమారుడు మైఖేల్ స్మారకార్థం దివ్యాంగులకు గృహపకరణాల పంపిణీ.

## విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఫిలిప్.



పులివెందుల (కదిలించే వార్త) జున్ 11: అంధబంధు డాక్టర్ వైఎస్. పురుషోత్తమరెడ్డి ఆశయాలను పునికిపుచ్చుకొని, సహృదయత, సేవాతత్పరతలతో అందరి ఆదరాభిమానాలను చూరగొన్న మహనీయుడు, ఆయన చిన్నకుమారుడు వైయస్ మైఖేల్ సత్యానందరెడ్డి చిన్నవయసులోనే మరణించినప్పటికీ, ఆయన మధురజ్ఞాపకాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, పురుషోత్తమరెడ్డి కుటుంబ సభ్యులు మైకేల్ స్మారకార్థం అవయవాలులేని దివ్యాంగులకు సేవాకార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఫిలిప్ పేర్కొన్నారు. దివంగత డాక్టర్ వైయస్ పురుషోత్తమరెడ్డి కుమారుడు మైకేల్ సత్యానందరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని పురుషోత్తమరెడ్డి పెద్ద కుమారుడు డా" వైయస్ సత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరుల చేతుల మీదుగా 30 మంది దివ్యాంగులకు గృహోపకరణాలు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందజేశారు. వికలాంగులకు మైఖేల్ జ్ఞాపకార్థం సేవాకార్యక్రమం చేపట్టి, చేయూతనందించిన కడప డాక్టర్ సత్యానందరెడ్డి, ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరులకు ఏపీ. దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా"ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ రఘుకర్, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వాల్మీకి సంఘం నాయకులు అంబక పల్లె బాలుడు, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతా మందిరంలో భాగవత అధ్యాయన కార్యక్రమం



పులివెందుల (కదిలించే వార్త) జున్ 11: పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీనివాస థియేటర్ వద్ద గల గీత మందిరంలో బుధవారం భాగవత అధ్యయన కార్యక్రమాలను భాగవత పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేష్ఠ మాసం పౌర్ణమి సందర్భంగా పులివెందులలో గీతా మందిరము నందు భగవద్గీత 13వ అధ్యాయం క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగం ప్రవచించడం జరిగినది. ఈ భాగవత కార్యక్రమాలను నార్పల బయన్న, నారాయణప్ప భగవత పండితుల నేతృత్వంలో ఘనంగా నిర్వహించగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం కమిటీ సభ్యులు అధ్యక్షులు తెరా పుల్లారెడ్డి కార్యదర్శి చిన్న ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది



# నేడు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి

### కడప జిల్లా పర్యటనను విజయవంతం చేయండి..

### కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప (కదిలించే వార్త) జున్ 11: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టే చర్యలలో భాగంగా ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి జూన్ నెల 12వ తేదీ కడప పర్యటన చేపట్టారని విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ పర్యటనలో జిల్లాలోని సమస్యలు తెలుసుకుని జిల్లా కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అహ్మదాబాద్ తీర్మానంలో పొందుపరిచిన పలు అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయనున్నారు.కడప నగరంలోని ఐ.ఎం.ఏ. హాలు నందు గురువారం మధ్యాహ్నం 3 నుండి 5 వరకు జరుగు సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్, డిపార్ట్మెంట్స్, సెల్స్ ,జిల్లా మరియు నగర కాంగ్రెస్ కమిటీ నాయకులు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల

# 8వ రోజ యోగాంధ్ర



కడప (కదిలించే వార్త) జున్ 11: కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో 8వరోజు యోగాంధ్ర గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది, యోగా గురువు యోగేశ్వర్ రెడ్డి గారు విద్యార్థినీ విద్యార్థుల యోగాసనములు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడమైనది. యోగాంధ్ర లో భాగంగా ఆసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ రాజారావు, శ్రీరాములు రెడ్డి, చంద్రమౌళి,ఒకేషనల్ లెక్చర సుధాకరరాజా , అమృతరాజు, సుజాత, పద్మావతి, రోజమ్మ, అధ్యాపకులు చంద్రమౌళి,హరికృష్ణ, విద్యావతి,శ్రీనివాసశర్మ తదితర అధ్యాపకులతో పాటు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఫిట్నెస్ లేని పాఠశాల, కళాశాల

# బస్సులపై చర్యలు తీసుకోవాలి.

### ఉప రవాణా శాఖ పరిపాలన అధికారి ఇ.వై. ప్రకాష్ కు వినతి పత్రం

### ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పిఎస్ఎఫ్) రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు డిమాండ్



కడప (కదిలించే వార్త) జున్ 11: కడప నగరంలోని ఊటుకూరు నందు గల జిల్లా రవాణా శాఖ కార్యాలయం నందు రవాణా శాఖ పరిపాలన అధికారి ఇ .వై. ప్రకాష్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలకు సంబంధించి కాలం చెల్లిన బస్సులు మరియు ఫిట్నెస్ లేకుండా రోడ్డు రవాణా వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొల్యూషన్ సర్టిఫికెట్ , ఇన్సూరెన్స్, పన్ను చెల్లింపు రసీదు తో పాటు, డ్రైవర్ లైసెన్సు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మరియు బస్సులు అద్దాలకు గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి కళాశాలలో పాఠశాలల బస్సులను తనిఖీలు నిర్వహించి అటువంటి బస్సులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాము.ఎటువంటి లైసెన్సులు లేని డ్రైవర్ల నియమించుకొని నడుపుతున్న దాదాపు జిల్లా వ్యాప్తంగా దాదాపు వెయ్యి నుండి 2000 బస్సుల వరకు నడుస్తూ ఉన్నాయి అటువంటి బస్సులపై చర్యలు తీసుకోవాలని. అలాగే కొన్ని పాఠశాలలో 60 సంవత్సరాలకు పైబడిన వ్యక్తులను బస్సు డ్రైవర్లుగా నియమించుకుని వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే విద్యార్థులకు ఏమవుతుందో అని ఆందోళన కలుగుతుంది వెంటనే దీనిపైన ఉన్నతాధికారుల స్పందించి తగు చర్యలు తీసుకొని ఎలా చూడాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. స్కూల్ బస్సులలో సాధారణంగా 25 నుంచి 40 వరకు సిటింగ్ కెపాసిటీ ఉంటుంది కానీ కొన్ని యాజమాన్యాలు 40 నుంచి 65 మంది దాకా విద్యార్థులను ఎక్కించి ప్రయాణం చేస్తున్నటువంటి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా విద్యార్థి యువజన ప్రజాసంకల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర

# కడప 2025 -2026 అడ్మిషన్లు ప్రారంభం

కడప (కదిలించే వార్త) జున్ 11: ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ 2025.2026 సంవత్సరముగాను ఓపెన్ ఇంటర్మీడియట్ ఓపెన్ ఇంటర్లో చేరవలసిన విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్లు జరుగుతున్నవి, ఓపెన్ ఇంటర్లో చేరవలసిన విద్యార్థిని విద్యార్థులు 16 సంవత్సరాలు నిండి ఉండవలెను, విద్యార్థినీ విద్యార్థు,కావలసిన సర్టిఫికెట్లు పదవ తరగతి ఒరిజినల్ మార్క్ లిస్ట్, ఒరిజినల్ ఆధార్ కార్డు, ఎస్సీ ఎస్టి, బీసీ ఒరిజినల్ క్యాస్ట్ సర్టిఫికెట్, ఒరిజినల్ బ్యాంకు పాస్బుక్, విద్యార్థిని విద్యార్థు వారిది లేకుండా ఉంటే తల్లిదండ్రులది, రెండు ఫోటోలు. తీసుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు రిమ్స్ రోడ్డు వైయస్సార్ కడప సంప్రదించవలసినదిగా కోరడమైనది. వివరములకు ఈ ఫోన్ నెంబర్. 9182099672 సంప్రదించగలరు..

# విద్యుత్ ఘాతానికి గురైన భాధితునికి చేయూత

## - ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ సి. ఎస్. సౌభాగ్య



రాజంపేట (కదిలించే వార్త) జున్ 11: అన్నమయ్య జిల్లా ఓబుళవారి పల్లి మండలం ఎస్టీ కాలనీకి చెందిన మునెయ్య అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం విద్యుత్ ఘాతానికి గురై కుడి చెయ్యి, కాలి వేలు తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ సి. ఎస్. సౌభాగ్య వెంటనే స్పందించి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మునెయ్య కుటుంబానికి అండగా నిలిచి వారి జీవనానికి కావాల్సిన సామాగ్రి అందచేశారు. ఈ సందర్భంగా సౌభాగ్య మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ మానవతా మరియు సేవా భావంతో ఎంతోమందికి పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అనందంగా ఉందన్నారు. తాము ముందు ముందు ఇంకా సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె అన్నారు. నేడు మునెయ్య కుటుంబానికి తాము అండగా నిలిచి సహాయం చేసినందుకు తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అభినందనలు తెలిపారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య పాలకవర్గ ఎన్నికలు





నల్లబెల్లి (కదిలించే వార్త) జున్ 11:నల్లబెల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పరస్పర సహాయక సహకార సంఘముల చట్టము 1995 ను అనుసరించి ఏపిఎం సునిత అధ్యక్షతన జరిగిన మండల మధర్ థెరిస్సా సహాయక సహకార పొదుపు పరపతి మహిళా సమాఖ్య సంఘం పాలక వర్గం ఎన్నికలు నిర్వహించగా 12 మంది ఈసీ ల ద్వార అధ్యక్షురాలిగా జంగలి మమత వెన్నెల వి వో నందిగామ , కార్యదర్శిగా ఇర్ల స్వప్న నవభారత్ వి వో రుద్రగూడెం, కోశాదికారిగా మూత్యాల మేనిక జయశ్రీ వివో ను ఏనుకొన్నారు , నూతనంగా ఎన్నిక కాబడిన పాలక వర్గం హర్షం వ్యక్తం చేస్తూ తమతమ పదవి భాధ్యతలను వినయ విదేయతలతో నిర్వహించుటకు ధన్యులము మని,విజయానికి సహకరించిన సంఘ సభ్యులు మరియు అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు సంబందిల్ మండల విజయవంతంగా 16- వ సారి ఎన్నికలు ఏర్పాటు చేయటం జరిగిందిని తమ సంఘ సబ్బులు అందరి సహకారంతో శాంతి యుత వాతావరణంలో ఎట్టకేలకు 16-వ పాలక వర్గం ఎనుకోవటం జరిగిందని. సభ్యుల అందరికి కొత్త పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాలుడి మృతికి కారకులైన


# వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



నల్లబెల్లి (కదిలించే వార్త) జున్ 11::కులం పేరుతో దూషించి 14 సంవత్సరాల బాలుని కర్రతో కొట్టి అవమానపరిచి ఆ బాలుడి ఆత్మహత్యకు కారకులైన నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని అన్నగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఎస్టి యానాది సామాజిక వర్గానికి చెందిన జెల్ల శ్రీకాంత్ అనే 14 సంవత్సరాల బాలుడు పై కర్రతో దాడి చేయడంతో ఆ దెబ్బలకు తాళలేక మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పసిప్రాయం లోనే తండ్రిని పోగొట్టుకున్న బాలుడిని అకారణంగా కొట్టి ఆ బాలుడి చావుకు కారణమైన నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు ఆ బాలుడు కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం అందించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇందులో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య,తెలంగాణ ఉద్యమకారులు బొట్ల పవన్,మామిళ్ళ ఐలయ్య,వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్,గడ్డల అనిల్ యాదవ్, రవి,తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా

# ఎన్నికైన బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రశంసల వెల్లువ



వరంగల్ (కదిలించే వార్త) జున్ 11: రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ఎన్.ఎస్.యూ.ఐ యూత్ కాంగ్రెస్, క్రీడా సంఘాలు నాయకులు, ఐ.ఎన్. టీయూసి నాయకులు, సామాజిక సంఘ సేవకులు, మైనారటీ నాయకులు, యువజన సంఘాలు, బందుమిత్రులు తదితరులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలసి బొకేలతో, శాలువలతో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చాలా కాలం తర్వాత కాంగ్రెసు అధిస్టానం సరియైన గుర్తింపు ఇచ్చి టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం సంతోషంగా ఉందని బొద్దిరెడ్డికి స్వీట్లు తినిపించి కాంగ్రేసు కలర్‌తో తయారు చేసిన కేక్ ను కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసిన పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి టిపిసిసి అద్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ కు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డికి, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గేకి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన వారికి అన్యాయం

## సిపిఎం పట్టణ నాయకుడు మడికొండ ప్రశాంత్.



పరకాల (కదిలించే వార్త) జూన్ 11:అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఎం నాయకుడు మడికొండ ప్రశాంత్ విమర్శించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు అందిస్తామని చెప్పి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడం జరుగుతుందని, చాలామంది పేదలకు ఇండ్లు వస్తాయని ఆశించినప్పటికీ నిరాశ ఎదురయిందని, ఇందిరమ్మ కమిటీలు నియమించినప్పటికీ అందులో కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యమిచ్చి ఇండ్లు కూడా వారికే ఇచ్చారని, గత ప్రభుత్వం కూడా డబుల్ బెడ్ రూమ్ లు బిఆర్ఎస్ కార్యకర్తలకు కేటాయించినట్లుగానే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇండ్లు కార్యకర్తలకే ప్రాధాన్యత ఇచ్చి పేదలకు అన్యాయం చేసిందని, పరకాల పట్టణంలోని రెండో వార్డులో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకుండానే, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చుకున్నారని విమర్శించారు, కార్యకర్తల కొరకు లబ్ది చేకూర్చడం కోసమే తీసుకొచ్చిన పథకాలను ప్రజల లబ్ధి కోసమే ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వము ప్రజాప్రతినిదులు స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, మాజీ మంత్రులు తన్నీరు, వేముల తదితర ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ (కదిలించే వార్త) జూన్ 11: ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరామర్శించారు. ప్రమాదవశాత్తు కాలుకు గాయమై సోమాజీగూడ యశోదా ఆస్పత్రిలో చేరిన పల్లాను బుధవారం మధ్యాహ్నం కేసీఆర్ పరామర్శించి, మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా వైద్యులకు కోరారు. ఈ సందర్భంగా కేసీఆర్ వెంట మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# మా ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించాలి:

## ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్




పరకాల/నడికుడ (కదిలించే వార్త) జూన్ 11: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని బత్తివానిపల్లి గ్రామంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులను మీ పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్ పాల్గొన్నారు.

# నాగారం అంగన్వాడి సెంటర్ లో ఎగ్ బిర్యానీ మెనూ ప్రారంభించిన యంపీడీఓ పెద్ది ఆంజనేయులు



పరకాల (కదిలించే వార్త) జూన్ 11: ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్, పరకాల మండలం, నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి ఆధ్వర్యంలో నాగారం అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమంలో యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడీ సెంటర్ తనిఖీ కి వెళ్ళగా అక్కడ ఒక పాప మాకు రోజూ పప్పుచారుతో తినబుద్ది కావడం లేదని చెప్పగా పేద పిల్లల కోరిక మేరకు రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ సెంటర్ లలో వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అనంతరం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నాగారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు కలిసి అంగన్వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంటింటి సర్వే నిర్వహించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలు అందరూ అంగన్వాడికి రావాల్సిందిగా అంగన్వాడీ ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా మార్చి అందిస్తున్నటు వంటి సేవల గురించి మహిళా సంఘం సభ్యులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగినది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ నుండి ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణీ, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అందిస్తున్న భోజనంలో ఇకనుండి వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ అందించాలని ప్రభుత్వము నిర్ణయించిందని నాగారం సెక్టార్ నాగారం గ్రామంలో పరకాల ఎంపీడీవో ఆంజనేయులు సమక్షంలో గర్భిణీ బాలింతలకు పిల్లలకు ఎగ్ బిర్యానీ అందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి, ఐకెపిసిసి రమాదేవి, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, రమాదేవి, కవిత, శ్రీలత , లక్ష్మి , రజిత, వివో ఏ విజయ, శారద అంగన్వాడి హెల్పర్స్, మహిళా మండలి సభ్యులు, కమిటీ సభ్యులు 50 మంది హాజరైనారు.

# నీరుకుళ్ళ ల్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కమిటీల నూతన ఎన్నిక



ఆత్మకూరు/ (కదిలించే వార్త) జూన్ 11: మంద కృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా జూలై 7న ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ జెండా గద్దెల నిర్మాణం కొరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా నీరుకుళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ మహిళా సమైక్య నూతన గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ హాజరైఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని నియమించడం జరిగింది. అధ్యక్షులు : అర్శం అనిల్ మాదిగ ,ప్రధాన కార్యదర్శి : కొమ్ముల శరత్ మాదిగ , ఉపాధ్యక్షులు : అర్శం రాజు మాదిగ , నాగరపు అనిల్ మాదిగ ,కార్యదర్శులు : వద్దేపల్లి ప్రశాంత్ మాదిగ , అర్శం సతీష్ మాదిగ ,సహాయ కార్యదర్శులు : వేల్పుల ప్రదీప్ మాదిగ , అర్శం వినయ్ మాదిగ మాదిగ మహిళా సమైక్య గ్రామ కమిటీ : అధ్యక్షురాలు : అర్శం శ్యామల మాదిగ ,ప్రధాన కార్యదర్శి : వద్దేపల్లి ప్రవళిక మాదిగ , ఉపాధ్యక్షురాలు : అర్శం శశిరేఖ మాదిగ కార్యదర్శి : బస్నే సువర్ణ మాదిగ , సహాయ కార్యదర్శి : అర్శం భద్రమ్మ మాదిగ ,ఈ కార్యక్రమంలో అర్శం బలరాం మాదిగ గ్రామ మాజీ సర్పంచ్ , ఎర్ర రాము మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు ,వర్శం సుధాకర్ మాదిగ , అర్శం సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మరియు గ్రామ కుల పెద్దలు ,యువకులు , మహిళలుపాల్గొన్నారు.

# దళితుల భూమిని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

## -దళితుల భూమి కబ్జాపై డిఆర్ఓకు ఫిర్యాదు!




ఆత్మకూర్ /(కదిలించే వార్త) జూన్ 11: ఆత్మకూరు మండలంలోని హౌజబుజర్గ్ గ్రామానికి చెందిన దళితుల భూమిని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని,దళితులకు న్యాయం చేయాలని ప్రముఖ న్యాయవాది అసైన్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్,ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం హనుమకొండలో బాధిత దళితులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ 1999 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం కింద గ్రామంలోని నిరుపేద దళితులకు 140 సర్వే నెంబర్ లోని 18 ఎకరాలను పంపిణీ చేశారని ఇందులో కొంత భూమి నేషనల్ హైవే రోడ్డుకు దగ్గరగా ఉండడం వలన ఈ భూమిపై కన్నేసిన కొందరు వ్యక్తులు దళితులను బెదిరిస్తూ,కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే స్పందించిన డిఆర్ఓ వైవి గణేష్ ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి సమస్యను పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విశ్వరత్న సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపకుడు పెండెల బిక్షపతి,బాధిత రైతులు మంగళపల్లి నవీన్,రవి, మహేందర్,మొగిలి సారయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విప్ కాలువ...



కనేకల్ న్యూస్ (కదిలించే వార్త) జూన్ 11: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యంత వేగమైన పనులు చేయడం జరిగిందని అన్నారు కణేకల్ గ్రామంలో నేసేపేట నందు సీసీ రోడ్డు 24 లక్షలు పూర్తి చేసిన సందర్భంగా నేసే పేట వాసులు అందరూ ముఖ్యఅతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసుల చేత సిసి రెడ్డిని ప్రారంభోత్సవంను చేయించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇదివరకు ఉన్న జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఏ ఒక్క పని కూడా పూర్తి చేయలేదని కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినాక ప్రతి మండలంలోని పల్లెల్లోను పనులను దగ్గరుండి పూర్తి చేస్తున్నామని తెలిపారు . ఇది ప్రజల పార్టీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు పార్టీ నాయకులు ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా తనిఖీ తనకి నిర్వహించిన ఇన్స్పెక్టర్ శంకర్..



కనేకల్ న్యూస్ (కదిలించే వార్త) జూన్ 11: కనేకల్ క్రాస్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బెంగళూర్ బేకరీ నందు 600 కొనగా 40/- ధర వుండగా 45/- అమ్మడమైనది,5/- ఎక్కువ, మరియు బిస్కట్ 35/- ఒకటి కొంటే ఒకటి ఉచితం కానీ బేకరి వారు 50/- అనగా 15/- ఎక్కువ ధరకు అమ్మడమైనద్ , ఇది లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం నేరం, సదరు బేకరి యాజమాన్యం మీద అధిక ధర కేసు నమోదు చేసి,అపరాదరుసుము ఆన్లైన్ ద్వారా 25000 వేలు కట్టించడమైనది ఇటువంటి(అధిక ధర అమ్మిన కఠిన మైన చర్యలు తేసుకోబడును

# రైతుల వద్ద వరి ధాన్యం 3.5 కేజీలు ఎక్కువ తీసుకుంటున్న ఎక్కడ పోయారు ది గ్రేట్ శంకర్

## కిరాణా సరుకులు కర్ణాటక నుంచి ట్యాక్స్ ఎగ్గొట్టి జీరో లో చేస్తున్న లక్షల్లో వదిలేసి చిన్న వ్యాపారులైన ఐదు పది రూపాయలు పై పడ్డ శంకర్

కనేకల్ న్యూస్ (కదిలించే వార్త) జూన్ 11: కనేకల్ క్రాస్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బెంగళూర్ బేకరీ నందు 600 మిల్లీలీటర్ల మిరిండా కూల్ డ్రింక్ బాటిల్ 40 ధర వుండగా 45 రూపాయలకు విక్రయించాడనీ అలాగే సన్ఫిస్ట్ బిస్కెట్ ప్యాకెట్ 35 ఎమ్మార్పీ ఉండగా మరియు ఒకటి కొంటే ఒకటి ఉచితం కానీ బేకరి వారు 50 అనగా 15 ఎక్కువ ధరకు విక్రయించాడని ఇది లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం నేరం, సదరు బేకరి యాజమాన్యం మీద అధిక ధర కేసు నమోదు చేసి,అపరాదరుసుము ఆన్లైన్ ద్వారా 25వేలు కట్టించారు. ఇటువంటి అధిక ధర అమ్మిన కఠిన మైన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ గుంతకల్ ఇన్స్పెక్టర్ శంకర్ వ్యాపారులకు సూచించారు. కానీ కూల్డ్రింకు ధర కూలింగ్ పెట్టి ఐదు రూపాయలు ఎక్కువ అమ్ముతుండడంతో ఏమీ కొంపులు అంటుకుపోలేదని రాత్రి అనక పగలనకా కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని వ్యాపారస్తులు రైతుల వద్ద మూడు 3.5 కేజీల ఆధారంగా బాదు భాదుతున్న ది గ్రేట్ శంకర్ అధికారి ఎక్కడికి వెళ్లారు అని రైతులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం సరఫరా చేసే స్టోర్లలో తూకాలు తక్కువ ఇస్తున్నారని. స్టాక్ పాయింట్లు డీలర్లకు తూకాలు తక్కువ ఇస్తున్న పట్టించుకోవడం లేదు అని అధికారులు ప్రజలు చర్చించుకుంటున్నారు. మెట్రోలజీ అధికారి ప్రతిసారి తనిఖీల్లో బేకరీలు మీద బిస్కెట్లు ప్యాకెట్లు పైన కూల్ డ్రింక్ పైన తనిఖీలు నిర్వహిస్తున్నాడు కానీ లక్షల్లో ప్రజల్ని దండుకుంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు బళ్లారి నుండి టాక్సు ఎగొట్టి జీరో పర్సెంట్ పై కిరాణా బిజినెస్ చేస్తున్న వారిపై ఎందుకు నోరు మెదపడం లేదు అనేదానిపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

# యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం

## యోగ గురూజీ వెంకటరామిరెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జూన్ 11: ప్రతి మనిషి యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని అంతేకాకుండా శారీరక మానసిక ఒత్తిడిని తట్టుకోగలిగే శక్తిని యోగ ద్వారా పొందవచ్చునని యోగ గురుజి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా గురువారం పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనిషి మనుగడకు యోగా అవసరం అని తెలియజేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మేము కాంగ్రెస్ పార్టీ సైనికులమే



కడప (కదిలించే వార్త) జూన్ 11: మేము కాంగ్రెస్ పార్టీ సైనికులమే షర్మిల నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నాం అని బుధవారం కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి-ఎస్ ఏ సత్తార్, మాజీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ నాసిర్ హుస్సేన్, డిసిసి మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ, మాజీ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు- అక్రమ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి-నాసిర్ ఖాన్, మాజీ పీసీసీ కార్యదర్శి- కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి, అన్వర్ ,జాన్ బాషా ,రత్నకుమారి తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి చేసిన నమ్మకద్రోహంతో పూర్తిగా వేనకబడిపోయింది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తుంది అనుకుని ఆశపడ్డాం, స్వాగతించాము. కానీ షర్మిల గారి నిజస్వరూపం మెల్లిమెల్లిగా బయటపడుతూ వస్తూ ఉంది రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి కోవర్టుగా పనిచేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులతో దూరంగా ఉంటూ తన కోటరీ ఏర్పాటు చేసుకోనటం పార్టీ కష్ట కాలం చాలా కాలంగా పనిచేసిన పార్టీ సీనియర్ నాయకులను దూరం చేస్తూ పార్టీ కార్యకర్తలుగా తనకు కావలసిన వారిని పదవులలో నియమించుకోవడం త్వరలో తమ వారితో పాటుగా అన్నలాగా చాప చుట్టగా చుట్టి వెళ్ళిపోయే ప్రయత్నాలుగా కనపడుతోంది ఉదా-రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నజీర్ అహ్మద్ ని ఏఐసీసీ ఎన్నిక చేస్తే చివరి నిమిషంలో తెలంగాణకు చెందిన ఆర్థిక నేరగాడు అనేక పోలీసు కేసులో ఉన్న వాడికి టికెట్ ఇవ్వటం. అలాగే హిందూపురం ఎంపీ అభ్యర్థిగా ఏఐసీసీ సమన్వయకర్త ఎస్ ఏ సత్తార్ బలపరిచిన గతంలో కేవలం పదివేల ఓట్లతో సమీప ప్రత్యర్థిగా ఉండిన ఖాసింఖాన్ కి టికెట్ ఇవ్వకుండా ఎవరో కర్ణాటకకు చెందిన వాడికి కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని వాడికి ఎంపీ టికెట్ ఇవ్వటం లాంటి పార్టీకి నష్టం చేసే చాలా చర్యలు చేశారు. ఈ రకమైన నిరంకుశ, నియంతృత్వ ,మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా షర్మిల నాయకత్వాన్ని మార్పు చేయాలని డిమాండ్తో జిల్లా సీనియర్ నాయకుల సమావేశం ఈనెల 9వ తేదీన ఏఐసిసి మెంబర్ సుంకర పద్మశ్రీ వచ్చిన సందర్భంగా ఐఎంఏ హాలులో సమావేశంజరుపుకున్న అనంతరం హాలులోకి లోపలికి జొరబడి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్లోకి వలస వచ్చిన దుండగులు రచ్చ చేయడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. 12వ తేదీన షర్మిల నాయకత్వంలో అదే ఐఎంఏ హాలులో జరగబోవు సమావేశాన్ని శాంతియుతంగా గాందేయ మార్గంలో అడ్డుకుంటామని తెలియజేశారు.

# వైశ్యవిద్యార్థులకు ఉచిత భోజనం

# వసతి సద్వినియోగం చేసుకోండి



పామిడి(కదిలించే వార్త) జూన్ 11: పామిడి పట్టణంలో అర్యవైశ్యసంఘంసభ్యులు ఉపాధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ అనంతపురం నగరం లోని వైశ్య హాస్టల్ లో పేద విద్యార్థులకు ఉచిత భోజన, వసతులు కల్పిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ ఉపాధ్యక్షులు తిరువిధుల జగదీష్ విజ్ఞప్తి చేశారు. వేడినీటి సరఫరా, డిజిటల్ లైబ్రరీ, సువిశాల అట స్థలం ఉన్నాయని అన్నారు. పామిడి ఆర్యవైశ్య సంఘం సభ్యులను ఉదద్దేశించి పైవిధంగా బుధవారం కోరారు. ఉద్యోగులకు, శిక్షణ సంస్థల్లో ఉన్నవారికి పెయింగ్ హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. అయన తో పాటు ఆ సంస్థ కోశాధికారి సత్యరంగయ్య, డిప్యూటీ వార్డెన్ మంజునాథ్ పాల్గొన్నారు. పామిడి సంఘం గౌరవ అధ్యక్షులు బి. వి. రత్నమయ్య, ఉపాధ్యక్షులు నల్లయ్యకార్యదర్శి శివ రంగయ్య పాల్గొన్నారు

# సామాన్యుడిపై ధరల పిడుగు

# పేదోడి నడ్డి విరుస్తున్న హస్తం

డా. పగడాల కాళీ ప్రసాద్ రావు

అభయ హస్తం కాదిది.. ధరలు పెంచే హస్తమిది.

సామాన్యుడిపై ధరల పిడుగు. ఏడాదిన్నర పాలనలో పెరిగిన ఛార్జీలెన్నో.

పేదోడి నడ్డివిరుస్తున్న హస్తం.

బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు.



పరకాల (కదిలించే వార్త) జూన్ 11: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్ టికెట్ ధరను నిరసిస్తూ పరకాల నియోజకవర్గ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పరకాల పట్టణ శాఖ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీగా వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. పెసురు విజయ్ చందర్ రెడ్డి. ఈ సందర్భంగా డా. కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి రాష్ట్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు చేయడం లేదని ఒక ఆర్టీసీలో మాత్రమే మహిళల కు ఫ్రీ ఇచ్చి వారికి ఇచ్చిన ఫ్రీ చార్జీలను పురుషుల నుండి వసూలు చేయాలనే ఉద్దేశంతో ఒకేసారి అత్యధికంగా బస్సు చార్జీలు పెంచడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థుల బస్ పాస్ పై 20% శాతం పెంచడం బాధాకరమైన విషయమని ఇప్పటికైనా పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన బస్ చార్జీలను తగ్గించకుంటే బిజెపి పార్టీ పక్షాన తెలంగాణ రాష్ట్రం మొత్తం భారీ ఎత్తున నిరసనను వ్యక్తం చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, రూరల్ మండల అధ్యక్షుడు కాసాగాని రాజ్ కుమార్ గౌడ్, నడికుడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, బిజెపి నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, కాచం గురు ప్రసాద్, దేవనూరు మేఘనాథ్, రాజ్ పురోహిత్ జయంతి లాల్, మార్త రాజభద్రయ్య, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి ఎర్రం రామన్న, రాజ్ పుత్ సంగీత, వేముల సదారాణి, పరకాల పట్టణ రూరల్ మండలం నడికుడ మండలం బిజెపి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఐ' టిడిపీ నియోజకవర్గ ప్రతినిధులతో సత్యవేడు పరిశీలకులు సమావేశం

## పార్టీ బలోపేతానికి చేయవలసిన కృషిపై సుదీర్ఘ చర్చ

## ఐ-టిడిపీ ప్రతినిధుల అభిప్రాయాలతో ఏకీభవించిన సత్యవేడు పరిశీలకులు



సత్యవేడు(కదిలించే వార్త) జూన్ 11: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ ఐ-టిడిపి అధ్యక్షులు యాచేంద్రనాయుడు, బుధవారం నాగలాపురంలో ఐ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సంతోష్ నాయుడు, మండల ఐటిడిపి అధ్యక్షులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఐటిడిపీ ప్రతినిధుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, బలోపేతానికి చేయవలసిన కృషి పట్ల సుదీర్ఘచర్చ జరుపడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కీలకపాత్ర పోషించాలని పలు సూచనలు అందించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ మండలాల ఐటిడిపి అధ్యక్షులు హేమంత్, ప్రేమ్,కుమార్, రమేష్,వెంకటేష్, పృథ్వి, వినీత, వేణు పాల్గొన్నారు.

# మండలంలో 3 కోట్ల14 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన (ఎమ్మెల్యే)



పామిడి (కదిలించే వార్త) జూన్ 11: మండలంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 3కోట్ల,14 లక్షల రూపాయలతో రెండు రోడ్లు ఒక హాస్టల్ నిర్మాణాలకు బుధవారం గుంతకల్ శాసనసభ సభ్యులు గుమ్మనూరు జయరాం శంకుస్థాపన చేశారు. పెన్నప్ప గుడి నుంచి వంకరాజుకాలవ గ్రామం వరకు 98 లక్షలు,మరియు మిడుతూరు గ్రామం నుంచి ఎదురూరు గ్రామం 90 లక్షల రూపాయలతో బీటీ రోడ్ల నిర్మాణం పనులకు, మరియు కస్తూరిబా పాఠశాల బాలికల నూతన హాస్టల్ నిర్మాణమునకు 1కోటి 26 లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భూమి పూజ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా గుంతకల్ నియోజకవర్గంలో బుధవారం 8 కోట్ల 64 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని, రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు వాళ్ళనే అవుతుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా డ్రైనేజీలు విద్యుత్ స్తంభాలు రాగు నీటి కొళాయిలు వీధులలో సిసి రోడ్లు లాంటి కొరత ఉండిన యెడల మా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. మన ప్రభుత్వం నందు అక్రమాలు అన్యాయాలు అధర్మాలకు చోటు లేదని కేవలం న్యాయం ధర్మం అభివృద్ధి లాంటి వాటికే స్థానం ఉంటుందన్నారు. పార్టీలో అలాంటి వాటికి పాల్పడిన వారి తోకలు కత్తిరిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మంచిగా న్యాయంగా ధర్మంగా అభివృద్ధి కోసం కష్టపడాలని అలాంటి వారికి పార్టీలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. పెద్దాయన చంద్రబాబునాయుడు పాలనలో అభివృద్ధి తాత్కాలికంగా కాకుండా చిరశ్మరనీయంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయరాం, ఆయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూర్ ఈశ్వర్, ఎంపీడీవో తేజోష్ణ, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, రాంబాబు,ప్రభాకర్ చౌదరి, బొల్లు.శ్రీనివాసులురెడ్డి,జింకల సంజీవ, ముసలిరెడ్డి,చిలకల రాజగోపాల్,గౌస్ పీరా, మోహన్ కృష్ణ,పశువులనాగరాజు, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ,శివశంకర్, తేల్ భాష, గోమాతిశంకర్,రామయ్య,అబ్దుల్ ఖాదర్,మండ్లరాజు,వెంకటేష్, గురుదాస్,వీరప్ప,మరియు ఆయా శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి





కడప (కదిలించే వార్త) జూన్ 11: జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలనీ అఖిల భారత విద్యార్థి సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడుతున్నారని మండిపడ్డారు,నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని మండిపడ్డారు, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు ఫీజులు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకపోయినా సీబీఎస్సీ అని ఏర్పాటు చేసుకొని ఇక్కడున్నటువంటి విద్యార్థుల కర్నూలుకి తీసుకొని వెళ్లి పరీక్షలు రాపిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు చేస్తున్నటువంటి విద్యా దోపిడీ మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేము విద్యార్థులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలి నో బ్యాక్ డే ఉండాలి క్రీడలు ఆడించాలని పత్రికా ప్రకటన ఇస్తున్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ విద్యార్థులను క్రీడల వైపు చూడకుండా వారిని యంత్రాల్లాగా తయారు చేసే విధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సమస్యలు చేస్తున్న దోపిడీని అడ్డుకట్టు వేయకపోతే సోమవారం నుంచి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే డిఈఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వర్షాన్ని ఆస్వాదించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**విజయవాడ ప్రయాణంలో భాగంగా అనంతపురం రైల్వేస్టేషన్ కు వచ్చిన పరిటాల సునీత**

**వర్షం రావడంతో ఆమె గొడుగు పట్టుకుని ప్లాట్ ఫామ్ మీద నడుస్తూ వెళ్లిన సునీత**



రాప్తాడు నియోజకవర్గం,(**కదిలించే వార్త) జూన్ 11:** నిత్యం రాజకీయాలు, ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీబిజీగా కనిపించే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం వర్షాన్ని ఆస్వాదిస్తూ కాసేపు సరదాగా గడిపారు. విజయవాడలో రేపు జరగనున్న ఏడాది పాలనకు సంబంధించిన వేడుకల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. అనంతపురం రైల్వే స్టేషన్ కు రాగానే వర్షం పలుకరించింది. చల్లటి సాయంత్రం వేళ వర్షం కురుస్తుండటంతో వెంటనే కారు దిగి... గొడుగు పట్టుకుని ప్లాట్ ఫామ్ పై నడుస్తూ ఆ వాతావరణం ఆస్వాదించారు. రైలు కదిలే వరకు ఆమె ప్లాట్ ఫామ్ మీద వర్షాన్ని చూస్తూ ఎంతో సంతోషంగా కనిపించారు. సహజంగా ఎప్పుడు ఇలా వర్షాన్ని ఆస్వాదించే అవకాశం రాదని... వేసవికాలం తర్వాత తొలకరి పలుకరిస్తున్న నేపథ్యంలో అనుకోకుండా ఇలా వర్షం రావడం... ఆ వర్షంలో గడపటం చాలా ఆహ్లాదాన్నిచ్చిందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ఏరువాక ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లిలో ఏరువాక ప్రారంభం**

**విస్తారంగా వర్షాలు కురిసి.. పంటలు బాగా పండాలని ఆకాంక్షించిన సునీత**

**బసంపల్లిలో 40లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఇచ్చిన మాటపై నిలబడే కుటుంబం పరిటాల కుటుంబం**



రాప్తాడు నియోజకవర్గం, **(కదిలించే వార్త) జూన్ 11:** రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామంలో ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. గ్రామంలో ఏరువాక కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. రైతు చెంద్రాయుడు పొలంలో రైతులు, అధికారులతో కలిసి ఏరువాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికీ ఏరువాక శుభాకాంక్షలు తెలపారు. ఎర్రటి బంగారం లాంటి నేలల్లో రైతుల మధ్య ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురిసి, రైతన్నల భూముల్లో సిరుల పంట పండాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వం వేరుసెనగ, కంది వంటి విత్తనాన్ని సబ్సిడీపై అందిస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు బసంపల్లి గ్రామంలో 40లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. అలాగే 35వేలతో నిర్మించిన పశువులు, గొర్రెలు, మేకల



దాహార్థి తీర్చడానికి మంచినీటి తొట్టెను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్టు చెప్పారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి.. ఏడాది కాలంలోనే ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా గత ఐదేళ్లలో చేయని పనులను ఈ ఏడాది కాలంలోనే చేసి చూపిస్తున్నామన్నారు. రానున్న నాలుగేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, ఇచ్చిన మాటపై నిలబడే కుటుంబం పరిటాల కుటుంబమని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిష్టప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## యోగ ను గ్రామీణ ప్రాంత ప్రజలు అనుసరించేలా కృషి చేయాలి "

**యం ఎల్ ఏ .దగ్గు పాటి వెంకటేశ్వరప్రసాద్**






అనంతపురం, **(కదిలించే వార్త) జూన్ 11:** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం తలపెట్టిన యోగాంధ్ర మాసోత్సవం లో భాగంగా జరుగుతున్న యోగ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి, ఐ సి డి ఎస్ పిడి నాగమణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కారక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అందరితో కలిసి యోగాసనాలు సాధన చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాసనాలు మెడిటేషన్ వలన అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతావని ,అంతేకాక మెమరీ పవర్ వర్కింగ్ కెపాసిటీ పెరుగుతుందని తెలిపారు. అలాగే యోగ ను గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా ప్రతి రోజు సాధన చేసేలా అవగాహన తో పాటు అనుకరించేలా చేయాలని కోరారు ,బుధవారం ఉదయం యోగేంద్ర మాస ఉత్సవాలలో భాగంగా అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల ప్రాంగణంలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐ సి డి ఎస్ సిబ్బందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎం ఎల్ ఏ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ యోగాసనాలు వేయడం వలన మానసికంగా సంతోషంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. అలాగే ఐసి డి ఎస్ పి డి నాగమణి మాట్లాడుతూ యోగ సాధనను ప్రజలు నిత్య జీవితం లో భాగం చేసుకొనేలా గ్రామీణ ప్రాంతాల లో అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని కోరారు , యోగాసనాలు



మెడిటేషన్ చేస్తే పని ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ రాంకుమార్ , డా లాల్యా నాయక్ ,డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, యోగ మాస్టర్స్ గురురాజా, కృష్ణవేణి ,పి యం ఓ నాగన్న ,ఐ సి డి ఎస్ ,సి డి పి ఓ లు డా శ్రీదేవి , భారతి సాజిదా బేగం లలితమ్మ , ధనలక్ష్మి , మంజునాథ , కృష్ణమాచారి ,సీనియర్ అసిస్టెంట్ బాబా , వైద్య శాఖ మరియు ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ హెల్త్ ఎడ్యు కేషన్ ఆఫీసర్లుగా హెూదా మార్పు పై అభినందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారీ డాక్టర్ ఈ బి దేవి



అనంతపురం, వైద్యం, **(కదిలించే వార్త) జూన్ 11:** అనంతపురం వైద్య ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలం పాటు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే వైద్య సిబ్బందికి నూతన వ్యాధులు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ల క్యాడర్ ఉద్యోగులను ఇకపై డిప్యూటీ హెచ్ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా పేరు మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిఓ జారీ చేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెల్త్యుకేటర్స్ సర్వీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి యు. వెంకటరమణ, కోశాధికారి ఎన్. వేణుగోపాల్, మహమ్మద్ షఫీ, సహాయ అధ్యక్షులు మహాపర్వీన్, కే. లక్ష్మి నారాయణ, జె. సత్యనారాయణ, విజయభాస్కర్, సి.వెంకటేష్, విజయ భారతి, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి గారి నీ కలసి జి.ఓ కాపీ 64 ను అందచేయడంజరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా లోని డిప్యూటీ హెచ్ఎడ్యుకేషన్ ఆఫీసర్లు కు అభినందించడం జరిగింది.

# యోగా జీవిత విధానం కావాలి

**ప్రపంచ యోగా దినోత్సవం చేయాలి...**

**మంత్రి సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం కళాశాల మైదానం లో భారీగాతరలి వచ్చిన యోగా ఔత్సాహికులు.....**

**యోగాబ్యాసంతో ఒత్తిళ్లు దూరం.**

**జిల్లా కలెక్టర్ టి యస్ చేతన్.**





పుట్టపర్తి, **(కదిలించే వార్త) జూన్ 11:** యోగా ఆవశ్యకతను చాటి చెప్పేందుకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోందని ప్రతి ఒక్కరూ యోగా ను జీవిత విధానం గా అలవర్చుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఉదయం ధర్మవరం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాది మంది భారీగా తరలివచ్చారు.జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జనసేన నాయకులు చిలకం మధుసూదన రెడ్డి, మహిళా నాయకురాలు జయశ్రీ, ఆర్డీవో మహేష్ ,డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఉదయ భాస్కర్, పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ జిల్లా అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు ఉద్యోగులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ,సామాజిక సేవా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది ,విద్యార్థులు చిన్నారులు మహిళలు , పోలీసు, ఉద్యోగ సిబ్బంది యోగ శిక్షకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**తొలుత మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.**

అనంతరం మంత్రిమాట్లాడుతూ యోగాంధ్ర మహోత్సవాల్లో భాగంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం జిల్లాలోని అనేక ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ ఔత్సాహికులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఈనెల జూన్ 21 నాటికి కనీసం 2 కోట్ల మందికి యోగాసనాలను నేర్పించేందుకు ప్రతి గ్రామం , పట్టణంలోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే సుమారు రెండు కోట్ల 25 లక్షల మంది దాకా రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామం పట్టణంలోనూ యోగాంధ్ర కార్యక్రమాలను జరుగుతున్నందున పని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమాల్లో పాల్గొని విజంతం చేయాలని మంత్రి కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి యోగాసనాలను చేరువగా చేసేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోది ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. యోగ పై అవగాహన పెంచుకొని యోగాసనాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. భారతదేశంలో ఋషుల కాలం నుండి సాంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని, గత 11 సంవత్సరాల క్రితం దేశ ప్రధాని మోది యోగాను అంతర్జాతీయ దినోత్సవం గా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితిని కోరడం జరిగిందని, అందువల్లనే ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా



దినోత్సవం గా జరపాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని మంత్రి తెలిపారు. గతంలో లక్షా 53వేల మంది దాకా సూరత్ లో జరిగిన యోగ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని, ప్రస్తుతం మన రాష్ట్రంలో జరిగే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో 5 లక్షల మంది దాకా యోగ ఔత్సాహికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు మంత్రి తెలిపారు.గౌరవ దేశ ప్రధాని మోది ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రం గర్వించే విధంగా రికార్డులను బద్దలు కొట్టే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సంకల్పించారని మంత్రి తెలిపారు. 11వ యోగా దినోత్సవం మన రాష్ట్రంలోని విశాఖలో నిర్వహించడం ఎంతో అదృష్టం గాను గర్వంగాను ఉందన్నారు. సుమారు 5 లక్షల మంది దాకా యోగ ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈనెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవం కార్యక్రమానికి ప్రధాని హాజరవుతున్న నేపథ్యంలో కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రస్తుత తరుణంలో అందరిలోనూ ఆరోగ్య భద్రత పెరిగిందని ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్లవైపు అడుగులు వేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. యోగా దినోత్సవం లో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక మండలి చైర్మన్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ యోగాబ్యాసంతో ఒత్తిళ్లు దూరమవుతాయని రోజువారి జీవితంలో ఎదురయ్యే వత్తిలను ఎదుర్కొనేందుకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో యోగాంతలకు విశేష స్పందన వస్తోందని ప్రతి ఒక్కరు రోజు



లో కొంత సమయాన్ని యోగా కోసం కేటాయించి సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతి గ్రామ సచివాలయస్థాయి నుండి జిల్లా పట్టణ కేంద్రం వరకు యోగ కార్యక్రమాలు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజలకు యోగ పై అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు ,వ్యాసరచన పోటీలు, పెయింటింగు, క్విజ్, రంగోలి వంటి కార్యక్రమాలను కూడా జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగా కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు తెలిపారు. గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనడం జరుగుతున్నదని పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం ధర్మవరం నకు చెందిన బాపు బాలాజీ శ్రీ లలిత నాట్య మండలి లో చిన్నారులు ప్రదర్శించిన యోగా సాంస్కృతిక నాట్య కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సుమారు 4000 మంది దాకా యోగ ఔత్సాహికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐదేళ్ల విధ్వంసం నుంచి.. అభివృద్ధి వైపుకు అడుగులేస్తున్నాం

**2కోట్లతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఈ ఏడాది కాలంలోనే ఏపీలో 36వేల కిలోమీటర్ల రోడ్లు వేశారు**

**అనంతలో 30 కోట్లరూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాం**

**మేము 10 నుంచి 15ఏళ్ల వరకు అధికారంలో ఉంటామన్న దగ్గుపాటి**





అనంతపురం అర్బన్,(**కదిలించే వార్త) జూన్ 11:** ఒక ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని..మరో 10 నుంచి 15ఏళ్ల పాటు అధికారం మాదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో సుమారు రెండు కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. 80 ఫీట్ రోడ్డు మార్గంలో కోటి రూపాయల జడ్పీ నిధులతో అయ్యప్ప స్వామి ఆలయం వరకు నూతన రోడ్డు ప్రారంభోత్సవం, రుద్రంపేట పంచాయతీలోని సవేరా ఆసుపత్రి వద్ద 50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భైరవ నగర్ ఎక్స్ టెన్షన్ లో 50 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు



నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్ల ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదన్నారు. అడుగడుగునా విధ్వంసం సృష్టించారన్నారు. బటన్ నొక్కి సంక్షేమ అందిస్తున్నామని ప్రజలను మభ్య పెట్టారన్నారు. ఈ ఏడాది కాలంలోనే 36 వేల కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఒక అనంతపురం నగరంలోని ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించమని దగ్గుపాటి అన్నారు. ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందిస్తున్నామని..అలాగే 16ఎం.ఎల్.డి. వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తైందని..దాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 50కోట్ల రూపాయల మున్సిపల్ నిధులతో రోడ్డు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నగరంలో గత ఐదేళ్లలో పార్కులను అధ్వానంగా మార్చారని..వాటిని కూడా పూర్తిగా మార్చి వేస్తున్నామన్నారు. సూర్య ఘర్ పేరుతో సోలార్ పవర్ ఇంటింటికీ అందించే విధంగా అలాగే రైతులకు సోలార్ మోటర్లు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుంటున్నారన్నారు. ఇంకా నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నామని.. ఏపీని ప్రపంచ పటంలో రోల్ మోడల్ గా మారుస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

## సబ్సిడీ వేరుసెనగ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి

**విత్తనం పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవన్న పరిటాల సునీత**

**రామగిరి రైతు సేవా కేంద్రంవద్ద వేరుసెనగ విత్తన పంపిణీ**

**60లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత**








రామగిరి, **(కదిలించే వార్త) జూన్ 11:** ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుసెనగ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరిలోని రైతు సేవా కేంద్రంలో వేరుసెనగ విత్తన పంపిణీని ఆమె ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా విత్తనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో డబ్బు వెచ్చించి రైతుల కోసం సబ్సిడీ పై వేరుసెనగ విత్తనం అందిస్తోందన్నారు. రైతులు విత్తనం తీసుకునే ముందు నాణ్యత చూసుకోవాలన్నారు. నాణ్యత లేని విత్తనం ఇస్తే వెంటనే దానిని తిరిగి వెనక్కు ఇవ్వాలన్నారు. విత్తనం వేసే వారు మాత్రమే దీనిని తీసుకోవాలని.. అలా కాకుండా బ్లాక్ మార్కెట్ కు తరలించే ప్రయత్నం చేయవద్దని కోరారు. కొందరు దళారీలు ప్రభుత్వ సబ్సిడీ విత్తనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు ఎన్ఎస్ గేట్ నుంచి రామగిరికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి పాపిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. 60లక్షల ఈఏపీ నిధులతో 1కిలోమీటర్ బి.టి.రోడ్డును నిర్మించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె అధికారులు, మండల, పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో కలసి రోడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో చాలా గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతిన్నా పట్టించుకోలేదన్నారు. ఒక్కరోడ్డు కూడా కొత్తగా వేసిన పాపాన పోలేదన్నారు. కూటమి వచ్చాక రోడ్ల సమస్యను చాలా పరిష్కరించామని.. ఈ సంవత్సరం కాలంలోనే ఎంతో అభివృద్ధి చూపించామన్నారు.

## సామాన్యుడిలా రోడ్డుపై టీ తాగుతూ కనిపించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**టీ స్టాల్ లో యువత, విదార్థి సంఘాల నేతలతో ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జూన్ 11:** యోగాపై అందరికీ అవగాహన కల్పించేలా యోగాసానాలు వేస్తూ.. ఒక సామాన్యుడిలా టీ స్టాల్లో టీ తాగుతూ కనిపించారు.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల నందు వైద్యశాఖ, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మార్గ మధ్యలో ఆదిమూర్తి నగర్ లోని అమృత టీస్టాల్ వద్ద ఆయన ఆగారు. అక్కడ యువత, విద్యార్థి సంఘాల నాయకులు, వాకర్స్ టీ తాగుతుండగా వారిని పలుకరించారు. అలాగే ఆయన ఒక సామాన్యుడిలా రోడ్డుపైనే టీ తాగారు. నగరంలో పరిస్థితుల గురించి ఆరా తీశారు. అలాగే విద్యార్థుల సమస్యల గురించి విద్యార్థి సంఘం నాయకులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు.

## గ్రౌండ్ లో యోగాసానాలు చేస్తూ ఆకట్టుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**అధికారులు, విద్యార్థులు, యువతతో కలిసి యోగా చేసిన ఎమ్మెల్యే**

**యువత గంజాయి ఇతర డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచన**




అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జూన్ 11:** యోగాపై అందరికీ అవగాహన కల్పించేలా యోగాసానాలు వేశారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే అందరితో కలిసి యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం,





మానసికోల్లాసం కోసం యోగా ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈనెల 21న విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోదీ వస్తున్నారని 3లక్షల మందితో యోగా చేసి ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసేలా చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆర్డీటీలో కూడా ఈనెల 21న 5వేల మందితో యోగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటి చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ డైరెక్టర్ గా ఎన్నికైన బొమ్మినేని శివ అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జూన్ 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ డైరెక్టర్ గా ఎన్నికైన బొమ్మినేని శివ నేడు అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాలువాతో సత్కరించి అభినందించారు

# సాక్షి పై ప్రజా సంఘాల నిరసనాగ్రహం

**అమరావతి ప్రాంత మహిళలపై వ్యాఖ్యల మీద పెద్ద ఎత్తున నిరసన**

**టవర్ క్లాక్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన**

**సాక్షిని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాల్సిందేనన్న నాయకులు**



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **జున్ 11:** అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో సాక్షికి వ్యతిరేకంగా నిరసనాగ్రహాలు కొనసాగుతున్నాయి. అనంతపురంలో ప్రజా సంఘాలు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున సాగింది. నగరంలోని టవర్ క్లాక్ వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ వద్ద బైఠాయించి సాక్షి పత్రికలను దహనం చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి డిబేట్లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యతా సంస్కారం లేని ఒక వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే సీనియర్ జర్నలిస్టుగా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు ఎందుకు ఖండించలేదని వారు నిలదీశారు. కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యల మీద సాక్షి పత్రిక నడుపుతున్న భారతీ రెడ్డి తో పాటు జగన్ రెడ్డిలు కూడా దీనికి క్షమాపణ చెప్పాలన్నారు.




అమరావతి ప్రాంతం మీద మొదటి నుంచి ఏదో ఒక రకంగా కుట్రలు పన్నుతున్నారని ఇప్పుడు ఏకంగా మహిళలను కించపరిచే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి పైశాచికానందానికి నిదర్శనం అన్నారు. దేవతల రాజధానిగా గుర్తింపు పొందిన అమరావతిని ఈ స్థాయిలో కించపరుస్తున్నారంటే వీరికి సభ్యత సంస్కారం ఉందా అని నిలదీశారు. వెంటనే సాక్షి పత్రికను, టీవీని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, విద్యార్థి సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నరుల సేవయే నారాయణ సేవ

# యదుగిరి యతిరాజ నారాయణ జీయర్ స్వామి



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **జున్ 11:** ప్రతి ప్రాణిలో దేవుని దర్శించడం హిందూధర్మం యొక్క గొప్పతనం అని అటువంటి హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని పాటిస్తూ ముందుకు వెళ్తున్న విజయ సాయి కుమార్ ను యదుగిరి యతిరాజ శ్రీమాన్ నారాయణ జీయర్ స్వామి అభినందనీయం అని అన్నారు. ఈ దినం బెంగళూరులోని మల్లేశ్వరం రోడ్ లో ఉన్న ఎదుగురి ఎతిరాజు పీఠం లో స్వామివారిని సాయి ట్రస్ట్ బృందం కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక షష్టిపూర్తి కార్యక్రమానికి భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లభించి అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని స్వామివారి చేతుల మీదుగా ఆశీర్వచనం తీసుకుని అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సొంత తల్లిదండ్రులని మర్చిపోతున్న ఈ రోజుల్లో ఎంతోమంది వృద్ధులకు సేవలందిస్తూ ముఖ్యంగా ప్రతి సంవత్సరం చర్మాంకంలో ఉన్న వారికి ఒక తీపి జ్ఞాపకాన్ని ఆనందాన్ని మిగిలించాలని సద్దేశంతో గత ఐదు సంవత్సరాలుగా షష్టిపూర్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి ట్రస్టును అభినందించి ఆశీర్వదించి పూర్ణఫలాన్ని మంత్రాక్షలను ప్రత్యేకంగా అందించి , ఎవరెన్ని అడ్డంకులు కలిగించిన మీరు ప్రస్తుతం ప్రయాణిస్తున్న ధర్మ మార్గంలోని ప్రయాణిస్తూ సేవలు కొనసాగించాలని అందుకు కావాల్సిన శక్తి మీకు లభిస్తుందని ఆశీర్వదించారు. అంతేకాకుండా జెస్టా మాసం పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 తేదీన జరగనున్న జనార్ధనానికి జేస్టాభిషేకం కు సంబంధించిన కరపత్రాన్ని కూడా స్వామివారి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు సునీల్ , వైకుంఠ క్షేత్రం శ్రేయాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.




# యువత కు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

# మెగా జాబ్ మేళా కు విశేష స్పందన

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.



శింగనమల నియోజకవర్గము, (**కదిలించే వార్త**) **జున్ 11:** యువత కు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని కొర్రపాడు సమీపాన బాలికల గురుకుల పాఠశాలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు అధికారులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభించడానికి ముందు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. ఆ తర్వాత గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మొక్కను నాటారు. అనంతరం నిరుద్యోగులను ఉద్దేశించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా, ఐ.టి. శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ కృషి తో రాష్ట్రానికి వివిధ రకాల కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తుండం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతకు ఇప్పటికే రాష్ట్రంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా దాదాపు 80 వేల వరకు ఉద్యోగాలు పొందారు. రానున్న రోజుల్లో ఇంకా వేల సంఖ్యలో ఉద్యోగాలు యువతకు లభిస్తాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు యువత పొందేటట్లు చేయడమే లక్ష్యంగా నారా లోకేష్ కృషి చేస్తుండటం నిరుద్యోగులకు శుభవార్త అని పేర్కొన్నారు.రాళ్లురప్పలతో నిండి ఉన్న హైదరాబాదు నగరాన్ని ఈరోజు సైబరాబాద్ గా తీర్చిదిద్దిన ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుంది.అంబేద్కర్ విదేశీ విద్య లాంటి పథకాల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు వారి జీవితాలలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి దోహాలు పడిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలిపారు. అనంతరం వివిధ రకాల కంపెనీలు నిర్వహిస్తున్న జాబ్ మేళా ను స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. కొందరికి ఉపాధి నియామక పత్రాలను అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కంపెనీలు రాష్ట్రానికి రావటానికి భయపడి, చివరకు అమరరాజ లాంటి కంపెనీలు పక్క రాష్ట్రానికి వెళ్లడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు,బుక్కరాయసముద్రం టీడీపీ మండల అధ్యక్షులు అశోక్ మాజీ జెడ్పిటిసి ఆలం వెంకట్ నర్సా నాయుడు,ఎంపీపీ సునీత,టిడిపి నాయకులు పసపుల శ్రీరామ్ రెడ్డి,6 మండలాల కన్వీనర్లు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల సమస్యలను మంత్రి

# దృష్టికి తీసుకెళ్లిన ఎస్.కె ఆనంద్ ట్రిక్కుమ్



అనంతపురం,(**కదిలించే వార్త**) **జున్ 11:** మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసిన ఎస్.కె ఆనంద్ ట్రిక్కుమ్. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఉచిత వైద్యం ప్రైవేటు ఆసుపత్రులలో అందించాలని ఈ సందర్భంగా కోరారు.

# బాలక్రిష్ణ రియల్ హీరో.. ఆయన అభిమానిగా గర్వపడుతున్నా.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం క్లబ్ లో ఘనంగా**

**బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు**

**ఆకట్టుకున్న బాలకృష్ణ**

**సంగీత స్వరాలు కార్యక్రమం**

**రాజకీయ, సినిమా, సేవా రంగాల్లో ఆయన**

**సేవలు ఎంతో విలువైనవి**

**ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని**

**ఆకాంక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**







అనంతపురం అర్బన్,(**కదిలించే వార్త**) **జున్ 11:** పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఒక రియల్ హీరో అని, ఆయన అభిమానికి నేను గర్వపడుతున్నానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం క్లబ్ లో బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే బాలక్రిష్ణ సంగీత స్వరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలయ్య పాటలతో కళాకారులు ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేను బాలక్రిష్ణకు చిన్నప్పటి నుంచి వీరాభిమానని.. కనీసం చిన్న ఆటోగ్రాఫ్ తీసుకుంటే చాలు జీవితం ధన్యం అనుకున్న రోజులున్నాయన్నారు. ఆయన వలనే నాకు ఎమ్మెల్యే సీటు వచ్చిందని.. అంతే కాకుండా ఆయన నాకోసం స్వయంగా అనంతపురం వచ్చి ప్రచారం చేశారన్నారు. నా నామినేషన్ కు ముహూర్తం కూడా పెట్టారని.. ఆయన పెట్టిన ముహూర్త బలం వలనే భారీ విజయం సాధించామన్నారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. అసెంబ్లీకి వెళ్లిన తర్వాత ఆయన ఆశీర్వాదం తీసుకున్నానని.. ఆయన గట్టిగా ఆలింగనం చేసుకుని.. ఎలా ఉన్నావు ఎంత మెజార్టీ వచ్చిందన్నది తెలుసుకున్నారన్నారు. అప్పుడు ఆయన పెట్టిన ముహూర్తం గురించి చెప్పారన్నారు. ఒ?కప్పుడు నేను ఆటోగ్రాఫ్ తీసుకుంటే చాలు అనే స్థాయి నుంచి ఆయన్ని ఆలింగనం చేసుకునే స్థాయికి వచ్చానందుకు గర్వంగా ఉందన్నారు. ఆయన సినిమా ఈవెంట్ రిలీజ్ ని సక్సెస్ గా చేద్దామని చెప్పారని అది జరగకపోవడంతో మరి పిలిపించి మాట్లాడి 20 రోజుల్లోనే సక్సెస్ మీట్ గ్రాండ్ గా నిర్వహించామన్నారు. ఈ మధ్యకాలంలో అవార్డు వచ్చిందని చెప్పి విషెస్ చెప్పడానికి వెళ్లామని.. దూరంగా ఉన్న మా దగ్గరకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారన్నారు. నిజంగా బాలక్రిష్ణ ఆయన రియల్ హీరో అని.. రాజకీయ, సినిమా, సేవా రంగాల్లో రాణించడం ఆనందంగా ఉందన్నారు. అనంతపురం నగరాన్ని గతంలో కన్నా భిన్నంగా అభివృద్ధి చేస్తున్నామని.. గతంలో ఉన్న ఎమ్మెల్యే కమీషన్ల కోసం పనులు చేశారని విమర్శలు చేశారు. త్వరలోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం.. ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ తో ప్రగతి వైపు ఏపీ అడుగులు పడ్డాయి

**వైసీపీ హయాంలో ఐదేళ్లు కేంద్ర ప్రభుత్వాలను**

**వినియోగించుకోలేని దుస్థితి ఉండేది**

**నిధులు పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని నాశనం చేశారు**

**వికాస్ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**కేంద్ర సాయంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి**

**వైపు నడపిస్తున్నారు**









అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **జున్ 11:** డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 11సంవత్సరాల భారతీయ జనతా పార్టీపై నగరంలోని ఒక ప్రైవేటు హోటల్లో వృత్తి నిపుణుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం తర్వాత ప్రజలు అన్ని ఆలోచించి ఎన్డీఏకి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఎన్నో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకోలేకపోయారన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని వైసీపీ నాయకులు దారి మళ్లించారన్నారు. కానీ ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని డబుల్ ఇంజన్ సర్కార్ ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతి సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 14 వేల 479 కోట్లు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 82 కేంద్ర పథకాలు మళ్లీ పట్టాలెక్కాయన్నారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మందికి చేకూరుతోంది, తాగునీటి సౌకర్యం, రహదారులు, అభివృద్ధి పనులకు ఊతం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, శిశువులకు, గర్భిణులకు ప్రయోజనం కల్పించడమే కాకుండా, గ్రామాలలో అనేక వసతుల కల్పనకూ కేంద్ర పథకాలు ఉపయోగపడేవన్నారు. గతంలో జగన్ సర్కారు ఆ పథకాల పేరుతో నిధులు తీసుకుని దారి మళ్లించేసిందన్నారు. ఆ పథకాలకు రాష్ట్రవాటా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. ఈ పరిస్థితుల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రంలో అభివృద్ధి దిశగా నడుస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# ఏరువాక పౌర్ణమి రోజు వ్యవసాయ పనులు ప్రారంభం

**ఈ ఏడాది మంచి వర్షాలు రావాలి.. పంటలు బాగా పండాలి**

**ప్రతి రైతుకి అండగా ఉంటాం.. రైతు సేవా కేంద్రాల నుంచి**

**రైతులకు అవసరమైనవి అందజేస్తాం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలో "ఏరువాక పౌర్ణమి"**

**సందర్భంగా వ్యవసాయ పొలంలో ఎద్దులతో, నాగలితో దుక్కి**

**దున్ని విత్తనం వేసిన జిల్లా కలెక్టర్**





అనంతపురం, (**కదిలించే వార్త**) **జున్ 11:** ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు పంటలను సాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని, ఈ ఏడాది మంచి వర్షాలు రావాలని, పంటలు బాగా పండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆకాంక్షించారు. బుధవారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కొర్రకోడు గ్రామం పరిధిలో "ఏరువాక పౌర్ణమి" సందర్భంగా వ్యవసాయ పొలంలో విత్తనం వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి జేష్ఠ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా వ్యవహరిస్తున్నారని, ఈ రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజ చేస్తారన్నారు. సంస్కృతిలో భాగంగా పూజ చేసి మంచి వర్షాలు రావాలని.. మంచి పంటలు పండాలని వ్యవసాయానికి వాడే పరికరాలను, పశువులను శుభ్రం చేసి పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, ప్రతి జిల్లాలోనూ ఖరీఫ్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వేరుశనగ, ఇతర విత్తనాల పంపిణీ మొదలైందని, జిల్లాకు కేటాయించిన విత్తన పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేశామని, 2025-26వ సంవత్సరానికి సంబంధించి లక్ష్యాన్ని తయారు చేసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పలు రకాల రైతుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 40 శాతం వర్షం అధికంగా వచ్చే అవకాశం ఉందని, ఈ సంవత్సరం సకాలంలో వర్షం రావాలని కోరుకుంటున్నామన్నారు. గత ఏడాది కూడా 40 శాతం అధికంగా వర్షం కురవడం జరిగిందని, సకాలంలో కురువకపోయినా వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందన్నారు. ప్రతి రైతుకి ప్రభుత్వం నుంచి అండగా ఉంటామని, రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవి అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహంగాను రైతులకు మినీ కిట్స్ అందిస్తున్నామని, పలువురు రైతులకు రాగి, కంది మినీ కిట్స్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను, సాయిల్ హెల్త్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, కార్డు ఎన్జీవో నిర్మలారెడ్డి, ఏవో విజయ్ కుమార్, ఎంపీడీవో కుళ్లాయి స్వామి, హౌసింగ్ ఏఈ అశోక్, ఏపీవో పోలేరయ్య, ఏవోలు బాల నాయక్, సోమశేఖర్, రాకేష్, ఆయా శాఖల అధికారులు, ఎంపిఈఓ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ కే.కే.సి రాష్ట్ర కార్యదర్శిగా

# నియామకమైన యం.యం.డి.ఇమామ్

## నగర, జిల్లా నాయకుల చేతుల మీదుగా యం.యం.డి.ఇమామ్ కు ఘన సత్కారం పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువ




అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **జున్ 11:** అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ కు ఏపీ రాష్ట్ర అసంఘటిత కార్మికులు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ కార్యాలయం నుండి వెలువడిన నియామక ఉత్తర్వుల పత్రాన్ని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పొలిటికల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా సార్వత్రిక ఎన్నికల్లో తను చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో కే.కే.సి స్టేట్ సెక్రెటరీ గా పదవి బాధ్యతలు ఇచ్చిన ఎపిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి కి, అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి కి నేరుగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.ఎస్ షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ పదవి రావడానికి సహకరించిన అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి కి నేరుగా కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిసి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి

# రాతి దేవస్థానంలో శ్రావణ మాసంలో

**వైకుంఠ సుఖ దానం రూములకు భూమి పూజ**

**పత్తికొండ మెడే పుల్లయ్య యాదవ్ ఒక్క రూముకు**

**6 లక్షల రూపాయలు విరాళం**



కసాపురం, (**కదిలించే వార్త**) **జున్ 11:** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఈరోజు పత్తికొండ గ్రామస్తులు మెండే పుల్లయ్య యాదవ్ సరోజినీ దంపతులు కుటుంబ సభ్యులకు అర్చకులు రాకేష్ స్వామి స్వామి అమ్మవార్లకు కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించడం అనంతరం పుల్లయ్య గారు మాట్లాడుతూ దేవస్థానం వారు నిర్వహించే భక్తులకు స్వాములకు విడిది సౌకర్యాల కోసం ఒక్క రూముకు ఆరు లక్షల రూపాయలు స్వామి అమ్మవారి ఆశీస్సులతో మేము మా కుటుంబం నిర్ణయించుకోవడం స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం అవకాశం మాకు కలిగినందుకు చాలా సంతోషంగా ఆనందంగా ఉందని మా నుండి ఇంకా కొంతమంది భక్తులను స్వామివారి సేవకు వస్తారని అందరూ ఉన్న దానిలో దైవ సేవలో కొంత అయినా సేవ చేస్తే భగవంతుడు మనకు దీనికి పది రెట్లు ఎక్కువ ఇస్తాడని ధర్మో రక్షిత రక్షిత: అన్నారు ఆలయ ధర్మకర్త తలారి పరశురాముడు మాట్లాడుతూ స్వామి అమ్మ వారి ఆశీస్సులతో శ్రావణమాసంలో వైకుంఠ సుఖ దామం రూములకు భూమి పూజ జరుగు ఈ కార్యక్రమానికి భక్తులను అన్ని కుల సంఘాల నాయకులను ఆహ్వానించి ఒక్కొక్క సంఘం లోని సభ్యులందరూ కలిసి 6 లక్షల రూపాయలు చెల్లించిన వారికి ఒక్కొ సంఘానికి ఒక్క రూము చిరస్థాయిగా కుల సంఘం పేరున గుర్తుండేలా శిలా పథకం ఏర్పాటు చేయబడును వారు వారి కుల సంఘంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు దైవ సేవలో భాగస్వాములు కావాలని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులు అష్ట ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలుగుతాయి అందరూ పెద్ద మనసుతో సహకరిస్తారని కోరుతూ అలాగే భక్తులు ఎవరైనా ముందుకు వచ్చి 6 లక్షల రూపాయలు చెల్లించిన వారి వారి కుటుంబం పేరుపైన చిరస్థాయిగా రూములు ఏర్పాటు చేయడం జరుగును వారి కుటుంబీకుల పెద్దల ఫోటోలు శిలా పథకం ఏర్పాటు చేయబడును 6 లక్షలు రూపాయలు విరాళంగా చెల్లించిన పుల్లయ్య వీరి కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానం చేస్తూ స్వామివారి తీర్థప్రసాదాలు స్థలచరిత్ర ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ప్రచార కార్యదర్శి సుధాకర్ రిటైర్డ్ రైల్వే స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఓం శాంతి ప్రసాద్ శశివర్ధన్ మురళి నారాయణ భక్తులు పాల్గొనడం జరిగినది

## సింగనమల బాలికల హాస్టల్ నందు 6,7,8,తరగతి విద్యార్థులకు అవకాశం కల్పించండి.




గార్లదిన్నె (కదిలించే వార్త) జున్ 11: ఎమ్మెల్యే బండారు శ్రావణికి వినతి పత్రం ఇచ్చిన డివిఎంసి మెంబర్ లోలూరు కుళ్ళాయప్ప. ఈరోజు కొర్రపాడు గురుకుల పాఠశాల నందు ఎమ్మెల్యే శ్రావణి మేడం వినతి పత్రం ఇచ్చి ఎమ్మెల్యే తో కుళ్లాయప్ప మాట్లడుతూ సింగనమల మండల కేంద్రంలో ఉన్నటువంటి బాలికల హాస్టల్ నందు ప్రభుత్వ పాఠశాల లో చదివే బాలిక విద్యార్థులకు 9,10, తరగతి విద్యార్థులకు మాత్రమే హాస్టల్ నందు అవకాశం కల్పిస్తున్నారు, మిగతా 6 7 8 తరగతి బాలిక విద్యార్థులకు హాస్టల్ నందు అడ్మిషన్ చేసుకోవడం లేదు మేడం,మొదట ఆరు ఏడు ఎనిమిది తరగతి విద్యార్థులు కూడా బాలికల హాస్టల్కు అప్లై చేసుకోండి అని నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది, అయితే ఇప్పుడు హాస్టల్ సిబ్బందిని అడిగితే బాలికల హాస్టల్ నందు కేవలం 9 10 చదివే బాలిక విద్యార్థులు మాత్రమే హాస్టల్ నందు అవకాశం ఉంటుంది అని చెప్పడం జరిగింది కావున దయచేసి 6 7 8 తరగతి చదివే బాలిక విద్యార్థులకు మండల కేంద్రంలోని బాలిక హాస్టల్ నందు అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశాను. దానికి ఎమ్మెల్యే మేడం స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి తొందరగా ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ తిరుపాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు రాచేపల్లి పాండు ,రామాంజనేయులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నార్పల ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా శేషారెడ్డి..



నార్పల, (కదిలించే వార్త) జున్ 11: నార్పల మండల ప్రజా పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బుధవారం శేషారెడ్డి బాధ్యతలు చేపట్టారు. నార్పల ఎంపిడిఓ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించే ఉమాదేవి బదిలీపై జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్ళగా శెట్టూరు ఎంపీడీవో కార్యాలయం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శేషారెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా నార్పలకు వచ్చారు ఎంపిడిఓ మమత దేవి ని కలిసి నార్పల మండల ప్రజాపరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో తోటి సిబ్బంది సహకారం తో కార్యాలయానికి వివిధ పనుల కోసం కార్యాలయనికి వచ్చే అందుబాటులో ఉంటు మంచి సేవలు అందిస్తామని తెలిపారు నూతన ఏఓ కి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సుబహన్, రవీంద్రనాథ్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, సురేష్ కుమార్ పార్వతమ్మ అభినందనలు తెలిపారు...

## యువత కు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం మెగా జాబ్ మేళా కు విశేష స్పందన:ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల (కదిలించే వార్త) జున్ 11: శింగనమల నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు సమీపాన బాలికల గురుకుల పాఠశాలలో ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అధికారులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొనడం జరిగింది. కార్యక్రమం ప్రారంభించడానికి ముందు డాక్టర్ %దీ=% అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించి, గురుకుల పాఠశాలలో మొక్కలను నాటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యా, ఐ.టి. శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ కృషి తో రాష్ట్రానికి వివిధ రకాల కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తుండం చాలా సంతోషంగా ఉంది. యువతకు ఇప్పటికే రాష్ట్రంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా దాదాపు 80 వేల వరకు ఉద్యోగాలు లభించాయి. రానున్న రోజుల్లో ఇంకా వేల సంఖ్యలో ఉద్యోగాలు యువతకు లభిస్తాయని అన్నారు. కూటమి ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నారా లోకేష్ కృషి చేస్తుండటం నిరుద్యోగులకు శుభవార్త అని. రాళ్ళు రప్పలతో నిండి ఉన్న హైదరాబాదు నగరాన్ని ఈరోజు సైబరాబాద్ గా తీర్చిదిద్దిన ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని తెలిపారు.అంబేద్కర్ విదేశీ విద్య లాంటి పథకాల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు వారి జీవితాలలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి దోహదపడిన ఘనత కూడా చంద్రబాబు గారిదే అన్నారు. ఈ సందర్భంగా కంపెనీలు నిర్వహించిన జాబ్ మేళాను స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది. అనంతరం కొందరికి ఉపాధి నియామక పత్రాలను అందజేశాను. గత ప్రభుత్వాల హయాంలో కంపెనీలు రాష్ట్రానికి రావటానికి భయపడి, చివరకు అమరరాజ లాంటి కంపెనీలు పక్క రాష్ట్రానికి వెళ్లడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వంలో కంపెనీలు మళ్లీ క్యూ కడుతున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు.



## ఏళ్ల కలను నెరవేర్చిన - పుత్తా

### ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు - ఊరుటూరు గ్రామస్తులు



వీరుపనాయనపల్లి (కదిలించే వార్త) జున్ 11: మండల పరిధిలోని ఊరుటూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ప్రజల కళ్ళల్లో ఆనందం, ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో స్మశాన వాటిక లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇప్పుడు ఊరట లభించింది, ఊరుటూరు గ్రామంలో స్మశాన వాటిక లేక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామంలోని ఎస్సి కాలనీ ప్రజలు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి దగ్గరికి ఊరుటూరు గ్రామవాసులు వెళ్లి గ్రామంలో స్మశాన వాటిక కావాలని అడగగా వెంటనే స్పందించిన పుత్తా, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు విరపనాయన పల్లి తాసిల్దార్ ఊరుటూరు గ్రామ సమీపాన వారికి స్మశాన వాటికను ఏర్పటూ చేశారు, ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చిన పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు..

## పదవ తరగతి సైనింగ్ స్టార్స్ లో ప్రభుత్వ విద్యార్థులకు అన్యాయం : చంద్రశేఖర్ యాదవ్



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 11: అధికారుల మీద పని ఒత్తిడినే కారణం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పరిగణలోకి తీసుకోలేని విద్యార్థికారులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై నిర్లక్ష్యం వహించిన వారి మీద చర్యలు శూన్యం కార్పొరేట్ ప్రైవేట్ విద్యను ప్రోత్సహించి ప్రభుత్వ విద్యకు తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే అధిక మార్కులు సాధించి ఉంటారో వారికి ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్ 2025 అన్న పేరుతో ప్రోత్సాహకాలు కార్యక్రమానికి ప్రభుత్వ విద్యార్థులపై నిర్లక్ష్యం చూపడం దేనికి సంకేతం అని కూటమి ప్రభుత్వంపై వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ మండిపడ్డారు,ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎవరైతే ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టల్స్, కేజీబీవీ, గురుకుల,మోడల్ స్కూల్స్, మున్సిపల్,జడ్పీ హై స్కూల్స్ యందు ఉంటూ మంచి మార్కులు సాధించారో వారికి మాత్రమే జగనన్న ఆణిముత్యాలు అనే పేరుతో ప్రోత్సాహకాలు అందించి ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేశారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యని కాకుండా ప్రైవేటు విద్యను కూడా ఇందులోకి మిళితం చేసి కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ అనేకమంది ప్రభుత్వ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయక ప్రైవేటు వారికే ఎక్కువ స్థాయిలో ప్రోత్సాహకాలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వం మూట కట్టుకున్నదని ఎవరైతే ప్రభుత్వ విద్యని అభ్యసించినారో వారిని చిన్నచూపు చూస్తూ ఉన్నటువంటి కూటమి ప్రభుత్వాన్ని వారి విద్యా వ్యవస్థ తీరును వైయస్సార్ విద్యార్థి విభాగంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎక్కువ మందికి అవకాశం కల్పించకపోవడం చాలా దురదృష్టం అన్నారు 184 మందిని ఎంపిక చేస్తే వారిలో ఎక్కువ శాతం విద్యార్థులు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించిన వారే ఉన్నారని తెలిపారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహించకుండా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు.

# పారిశ్రామికవేత్తలుగా గ్రామీణ యువత

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
పెనుకొండలో సీ డాప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
25 రకాల చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై శిక్షణ
స్థానిక అవసరాలకు తగ్గట్లు పరిశ్రమల ఏర్పాటు
రుణాలు, సబ్సిడీలపై అవగాహన : మంత్రి సవిత
భారీగా తరలొచ్చిన యువత





పెనుకొండ, (కదిలించే వార్త) జున్ 11: పెనుకొండ : గ్రామీణ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. యువతకు ఉద్యోగాల కల్పనతో పాటు పలువురికి ఉపాధి కల్పించేలా 25 రకాల చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంతో పాటు యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మరియు ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్ ), సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై యువతకు అవగాహన సదస్సును స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత, మార్కెట్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలపై శిక్షణ అందజేస్తూ, పల్లెల్లో చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా 25 రకాల పరిశ్రమలను ఏర్పాటు చేయడంపై యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు సబ్సిడీ రుణాలు అందజేయనుందన్నారు. అదే సమయంలో వారు చేసే ఉత్పత్తులకు కూడా ప్రభుత్వమే మార్కెట్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మరియు ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్ ), సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటు-ఉపాధి అవకాశాల కల్పనపై అవగాహనతో పాటు శిక్షణా కార్యక్రమాలను తమ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై యువతలో ఉన్న అపోహాలను ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తొలగిస్తామన్నారు. రుణ సదుపాయలు, సబ్సిడీలపైనా ఈ సదస్సులో వివరించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని అయిదు మండలాల్లోనూ ఈ తరహా అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పెనుకొండలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలొచ్చిందని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

### 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం...

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు శ్రమిస్తూ... ఏపీలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తున్నారన్నారు. ఎన్నో దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలొస్తున్నాయన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో పెనుకొండ నియోజక వర్గానికి ప్రథమ నిలిపేలా కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### మహిళలకు ఎంతో మేలు

ఆయా ప్రాంతాల అవసరాలు, స్థానికంగా లభ్యమయ్యే రా మెటీరియల్లకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుపై ఉత్సాహవంతులైన యువతకు అవగాహన కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అవసరమనుకుంటే పంచాయతీ స్థాయిలోనూ ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమాలతో మహిళలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటు ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. వ్యక్తిగతంగా, సామూహికంగా చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో మహిళలకు అండగా ఉంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, స్టేట్ మిషన్ మేనజర్ విజయకుమార్ ,సెంచూరియన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ అనిల్ కుమార్ ఫుడ్ కార్పొరేషన్ జోనల్ ఆఫీసర్ మారుతి, సూర్యనారాయణ లు , లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో అనుమతి లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఎంక్వయిరీ వేయాలి

తప్పుడు పత్రాలు పెట్టి జిల్లా విద్యాశాఖ అధికారులు మోసం చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యులు
ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో
డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా
నగరంలో నాలుగు బ్రాంచ్లను సీజ్ చేస్తామని హామీ ఇచ్చిన డీఈవో
విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న
చైతన్య విద్యాసంస్థలకు రేపు జిల్లా విద్యాశాఖ
అధికారులు వెళ్లి పర్యవేక్షణ చేయాలి
జిల్లాలో చైతన్య విద్యా సంస్థలు ప్రభుత్వం
నిర్ణయించిన సమయాన్ని పాటించాలి




అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 11: అనంతపురం అర్బన్: అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు చేస్తున్న విద్యా దోపిడి విద్య మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ మాయమాటలు చెప్పి విచ్చలవిడిగా పర్మిషన్లు తీసుకొని నడుపుతున్న వాటిని సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జి జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యా సంస్థలు జిల్లా విద్యాశాఖ అధికారులకు దొంగ పత్రాలు ఇచ్చి అనుమతులు తీసుకొని విద్యాసంస్థలు నడుపుతున్నారని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడంతో జిల్లా డీఈఓ తో చర్చించి జిల్లాలో ఏవైతే అనుమతులు లేకుండా చైతన్య విద్యాసంస్థలు నడుపుతున్నారో నాలుగు బ్రాంచ్లను సీజ్ చేస్తామని డి ఈ ఓ తెలిపారని పేర్కొన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు నగరంలో కో ఎడ్యుకేషన్ కు కొన్ని బ్రాంచ్లు పర్మిషన్ తెచ్చుకొని కేవలం అమ్మాయిలతో నడుపుతూ మరికొన్ని బ్రాంచ్ లకు అమ్మాయిలకు పర్మిషన్ తెచ్చుకొని కో ఎడ్యుకేషన్ నడుపుతూ, ఒక బ్రాంచ్ లో విద్యార్థులకు సంఖ్యకు ఎక్కువగా విద్యార్థులను పెట్టుకుని విద్యాసంస్థలు నడుపుతున్నారు.. విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను ఆన్లైన్ ద్వారా ఇళ్లకు పంపడం నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాల అమ్మకూడదని ఉన్నప్పటికీ, వాటిని తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. రేపటి నుంచి విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులు నగరంలో ఉన్న చైతన్య విద్యాసంస్థలలో వెళ్లి పర్యవేక్షణ చేసి విద్యార్థుల దగ్గర ఉన్నటువంటి పుస్తకాలు వారి సంస్థ పేరుతో ముద్రించిన పుస్తకాలు ఉన్నాయా లేదా అని విచారణ చేయాలని డిమాండ్ చేశారు. చైతన్య విద్యాసంస్థలకు ఒక్క బ్రాంచ్కు కూడా గ్రౌండ్ ఏర్పాటు చేయకుండా విద్యార్థులను క్రీడలు ఆడించకుండా కేవలం చదువు పేరుతో ఒక యంత్రాల్లాగా తయారు చేస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.. శ్రీ చైతన్య విద్యా సంస్థలు చేస్తున్న మాఫియా దోపిడీ పైన ఒక ప్రత్యేకమైన అధికారిని నియమించి వారు చేస్తున్న దోపిడీకి ఆధారాలతో సహా విద్యార్థి సంఘాలుగా అందజేస్తాం వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారుల పైన ఆందోళన కార్యక్రమాలు చేసి రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు తమ పైన ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు జిల్లా నాయకులు ఆంజనేయులు వెంకటే నాయక్ మంజు రమణయ్య నాని సమీర్ బాబ్జాన్ మనోహార్ యశ్వంత్ కార్తీక్ జయ తరుణ్ అక్బర్ ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి విజయ్ సోము అజయ్ ఏఐఎస్బి నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అధిక దిగుబడులు సాధించే విధిగా వ్యవసాయ అధికారులు సలహాలు ఇవ్వాలి

"రైతులకు సకాలంలో నాణ్యమైన వేరుశనగ విత్తనం పంపిణీ"
పెడపల్లి లో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన
మంత్రి సవితమ్మ..! పుట్టపర్తి ఎమ్మెల్యే
సూపర్ సిక్స్ పథకాలు సక్రంగా అమలు చేయుచున్నాము
మహిళలకు ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ






పెడపల్లి, (కదిలించే వార్త) జున్ 11: వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రైతులకు అందజేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెడపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ సీజన్ ద్వారా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మండలం పెడపల్లి గ్రామంలో స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం లో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ గారు ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి నెల వివిధ సామాజిక భద్రత పెన్షన్లు ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే పంపిణీ చేయుచున్నామని తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా రైతుల కష్టాలు చూసి చంద్రబాబు నాయుడు, కృష్ణా జలాలను రాయలసీమకు అందజేసిన మహనీయుడని తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు పండించిన పండ్లు ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయని మంత్రివర్యులు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రిప్ వ్యవసాయం ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాలు ఉన్న ఉచితంగా డ్రిప్ పరికరాలు అందజేయడం జరిగిందని. అలాగే అన్నదాత సుఖీభవ పథకానికి 20 వేల రూపాయలు అంత చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. మంత్రివర్యులు చేతుల మీదుగా లబ్ధిదారులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు, సర్పంచ్ మంగ్లీ బాయ్, జడ్పిటిసి మెంబర్ జి లక్ష్మీనరసమ్మ, ఆర్డీవో సువర్ణ సామకోటి ఆదినారాయణ, సోమశేఖర, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ఆధ్వర్యంలో ఘనంగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ 90వ వార్షికోత్సవ సభకు హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ







హైదరాబాద్, (కదిలించే వార్త) జున్ 11: హిందీ ప్రచారసభ హైదరాబాద్ స్థాపించబడి 90 సంవత్సరాలు అయిన సందర్భంగా నాంపల్లిలోని సభాగృహంలో 90వ వార్షికోత్సవ సభను హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది. కార్యక్రమమునకు అధ్యక్షుడిగా ప్రొ? చంద్రదేవ్, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, విశిష్ట అతిథులుగా సెంట్రల్ హిందీ డైరక్టరేట్ డైరక్టర్, న్యూఢిల్లీ ప్రొ? సునీల్ బాబురావ్ కులకర్ణి హాజరయ్యారు. కార్యక్రమములో ముందుగా



అతిథుల ద్వార దీప ప్రజ్వలన చేయడం జరిగినది. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ అధ్యక్షులు ప్రొ? చంద్రదేవ్ మాట్లాడుచూ హిందీ ప్రచారసభ ద్వార లక్షల మంది విద్యార్థులు హిందీ భాషను నేర్పించడంతో పాటు వేలమంది హిందీ టీచర్లుగా మరియు లెక్చరర్లుగా తయారు చేయడం జరిగినదని తెలిపారు. ముఖ్య అతిథి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుచూ హిందీ ప్రచారసభ హైదరాబాద్ 90 సంవత్సరాలుగా హిందీ ప్రచారం చేస్తూ హిందీ భాషాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఈ సంస్థ అభివృద్ధి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. భారతదేశంలోని ఆదివాసిలు కూడ తమ భాషలో మాట్లాడం కంటే హిందీలో మాట్లాడటానికి




సంతోషం వ్యక్తం పరుస్తారన్నారు. హిందీ భాషతో జాతీయ సమైఖ్యత భావం పెంపొందిస్తుందని తెలిపారు. హిందీ ప్రచారసభ కార్యక్రమములు అభినందనీయమని తెలిపారు. సెంట్రల్ హిందీ డైరక్టరేట్ న్యూఢిల్లీ, కేంద్రీయ హిందీ సంస్థాన్ డైరక్టర్ సునీల్ బాబురావ్ కులకర్ణి మాట్లాడుచూ హిందీ ప్రచారసభ అనేక హిందీ ప్రచార, హిందీ భాషాభివృద్ధి కార్యక్రమములు చేసుకుంటూ 90 సంవత్సరాలు పూర్తి చేయడం చాలా గొప్ప విషయం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా హిందీ భాషకు విశిష్ట సేవలు అందించిన ప్రొ? సురేష్ పురీ, గిరిధర్ రావు, రమాదేవి, గోవింద్ ఖుర్చే, విభా భారతి, రామచందర్, శిశిర్ కేడియా, మహేశ్వరి, విజయ వాగ్మాడే పోటీ పరీక్షలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ అధ్యక్షుడు డా? సి.ఎల్. నాయుడు, తెలంగాణ హిందీ ప్రచారసభ సెక్రటరీ ఏ.కె. రాజు, హిందీ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రచారకులు, కేంద్ర వ్యవస్థాపకులు, వర్గ సంచాలకులు, హిందీ ప్రేమికులు, హిందీ భాషాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710